Digitized in 2006
by
Thrinaina Informatics Ltd, Secunderabad, A.P., India.
(http://www.thrinaina.com)

From the original owned by
Sundarayya Vignana Kendram
and its partner Institutions

as part of the
British Library Endangered Archives Programme
supported by the
Lisbet Rausing Charitable Fund

Except for individual research purpose
any reproduction should be made with
written permission from the

Sundarayya Vignana Kendram,
1-8-1/B/25/A, Bagh Lingampally, Hyderabad - 500 044
Andhra Pradesh, India

COPYRIGHT STATEMENT

The copyright laws of the United States (Title 17, United States Code) and of India (Copyright Act of 1957) govern the making of photocopies or other reproductions of copyrighted material including foreign works under certain conditions. In addition, the United States extends protection to foreign works by means of various international conventions, bilateral agreements, and proclamations.

Under certain conditions specified in the laws, libraries and archives are authorized to furnish a photocopy or other reproduction. One of these specified conditions is that photocopy or reproduction is not to be used for any purpose other than private study, scholarship, or research. If a user makes a request for, or later uses, a photocopy or reproduction for purposes in excess of "fair use," that user may be liable for copyright infringement.

These institutions reserve the right to refuse to accept a copy order if, in their judgment, fulfillment of the order would involve violation of the copyright laws of the United States or India.

ప్రభాకరామాత్యకవి, ఆదిపూడి,
1871-1933

ఉమాపత్యభ్యుదయము అను కామినేనివంశచరిత్రము

కాకినాడ, 1909

Record no. 266

Prabhākarāmātyakavi, Ādipūḍi,
1871-1933

Umāpatyabhyudayamu anu
Kāminēnivaṃśacaritramu

Kākināḍa, 1909

Record no. 266

SUNDARAYYA VIGNANA KENDRAM
1-8-1/B/25/A, Bagh Lingampalli
Hyderabad – 500 044, Andhra Pradesh, India

Bibliographic Record Target

ప్రభాకరామాత్యకవి, ఆదిపూడి, 1871-1933.

ఉమాపత్యభ్యుదయము అను కామినేనివంశచరిత్రము / ఇది ఆదిపూడి ప్రభాకరకవి విరచితము.- కాకినాడ : శ్రీ సుజనరంజనీముద్రాక్షరశాల, 1909.

(1), v, 81 p. :port. ;20 cm.

Record no. 266

Prabhākarāmātyakavi, Ādipūḍi, 1871-1933.

Umāpatyabhyudayamu anu Kāminēnivaṃśacaritramu / idi Ādipūḍi Prabhākarakavi viracitamu.- Kākināḍa : Śrī Sujanarañjanīmudrākṣaraśāla, 1909.

(1), v, 81 p. :port. ;20 cm.

Record no. 266

35 mm microfilm
Image placement: IA (IIA) IB IIB Date filming began:

శ్రీ కృ... దేవరా...ంధ్ర భాషానిలయము
69 పద్యకావ్యము
సంఖ్య ..... ప-

104

275

R
275

శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషానిలయము
పద్యకావ్యము
సంఖ్య. 126

Umapatnyabhyudayam.

BY

A. PRABHAKARA ROW.

Printed by P. Brahmananda Rao at the Sujanaranjani Printing Works,
Cocanada 1909.

శ్రీ రస్తు.

శ్రీరాజరాజేశ్వరాయనమః.

ఉమాపత్యభ్యుదయము

అను

కామినేనివంశచరిత్రము.

232

225

ఇది

ఆదిపూడి ప్రభాకరకవి విరచితమై

శ్రీ

దోమకొండ సంస్థానాధిప రాజాఉమాపతిరావు మహారాజావారి
బహద్దర్ దేశాయివారి

యాజ్ఞానుసారము

కాకినాడ:

శ్రీ సుజనరంజనీముద్రాక్షరశాలయందచ్చుకూర్పఁబడి

గ్రంథకర్తగారిచే ప్రకటించఁబడియెను.

నెం ప-4
తేది

1909

Raja Ramchunder Rao.

476

Raja, Omapath Rao, Mahabalwanth, Bahadur,
Samasthan, Domakonda.

శ్రీకామినేని వంశవృక్షము.



PREFACE

This little book deals with the history of the Kamineni family and is written in Telugu verse by the author Adipudi Prabhakararau under instructions from Sree Raja Umapathi Rau Bahadur, the enlightened and cultured descendant of that cultured and well known family. Books of this kind are very rarely met with in Telugu Literature and great credit is due to the author for the lucid style and simple rhetoric in which it has been written. This family history biographical and descriptive as it is, besides being interesting to readers of Telugu poetry may very well be said to be a contribution to the history of the Telugu country which has been the cradle of many important and note-worthy families of historical and biographical interest but whose character is being almost forgotten by the present generation.

The book opens with a short interesting sketch of the vicissitudes of Deccan and the history of the Mohammadan dynasty of Hyderabad. The founder of this family is Kaminedu after whose name the family is known. His son Kachareddi was granted a sannad by Nawab Sultan Mahammad of the Estate of Domakonda. The members of this family therefore belong to the ancient family of Reddies who were at one time most important and powerful in Deccan and the Telingana Country. Among the members of this illustrious family Kachareddi was celebrated for his valour, Mallareddi for his great literary attainments and authorship of the celebrated Padmapuranum and many works and his strong devotion to Rama, Rajeswara Row for his godliness and warriorship, Rameswararow for his great physical strength and his brother Someswararow for his charity. This family has been thus from time to time embellished with such illustrious personages whose biography is a pleasure to read

and whose descendant the present Rajah may very well feel proud of belonging to. Rajah Someswararau curried very high favour with the late Sir Salarjung Bahadur, and rendered good service to The Nizam of Hyderabad. Rajah Ramachendrarow at whose instance and advice the author has written this book is the grand-son of Rajah Someswararow, and the son of Umapathirow Bahadur, the present ruling Rajah of the family Estate of Domakonda.

COCANADA
3-5-09.

K. R. V. KRISHNA ROW, B. A.,
Zamindar of Polavaram.

పీఠిక.

ఉమాపత్యభ్యుదయమను నామాంతరముగల యీకామినేని వంశచరిత్రమును రచియించినకవి ఆదిపూడి ప్రభాకరామాత్యుఁడు తండ్రి బుచ్చివేంకయామాత్యుడు తల్లి రామలక్ష్మమాంబ తాతతండ్రుల నివాసము ప్రస్తుతము గుంటూరుమండలమందున్న ఆదిపూడి యనుగ్రామము. ఈకవిజన్మభూమి బెంగుళూరు. ఈకవిపుంగవుండు చిరకాలము గద్వాలసంస్థానమునం దాస్థానకవిగానుండె. ఒక గద్వాలయేకాదు నైజాము మండలములో నీకవి నెఱుఁగని సంస్థానమె లేదు. తదాస్థానాధిపతియగు రామభూపాలునకుఁగాని తద్బంధుమిత్రాది పరివారమునకుఁగాని యిక్కవియందలి మహాభిమానమును మేము స్వయముగఁ జూచి యెఱుంగుదుము. ఇక్కవి పెద్దన్నయుఁ జిన్నన్నయుఁ దమ్ముండును మిగుల పేరుచెందిన మహాకవులు. నిజముగా వీరిది కవివంశమని నుడువుటకేమియు సందియంబుండదు. ఈగ్రంథము కామినేనివారను గృహనామముగల దోమకొండ సంస్థానప్రభువుల యద్భుతౌదార్యవీర్యసాహసాదిగుణములు తెలుపును. ఈదోమకొండ సంస్థానము నైజాము రాజ్యములోని యొకశాఖ. ఈగ్రంథమందుఁ జక్కని ప్రస్తావన కల్పించి యీభారతఖండముయొక్క యభ్యుదయాదికమును దీని పరిపాలించిన రాజులయు నిందున్నకవులయుఁ జరిత్రంబును బ్రిస్తుతప్రభువులగు నాంగ్లేయులవలన దీనికిఁగలిగిన యభ్యుచ్ఛ్రయంబును మొట్టమొదట స్థాలీపులాకన్యాయముగా వర్ణింపఁబడినది. పిదప దోమకొండ సంస్థానప్రభువంశపరంపరయు నాతికఠినంబులై రసవంతములై యనతిశయోక్తిగుంభితంబులై స్వభావోక్తి సుందరంబులై ముద్దులు మూటలు కట్టుచక్కని మృదుపదములచేనలంకృతంబులగువర్ణనాంశంబులచేఁజెవుల

కుజవులుపుట్టించునట్లువర్ణింపఁబడినది. ఈకవికవితాకన్యక నాగరకసతీతిలకమువలెసహజాలంకారములచేఁగైసేయఁబడిన సద్గుణవతిగాని యెట్టు వునగలైనను దాల్చిలేనిపోని సింగారమునుఁడక్కుటెక్కులుచూపించు వారకాంతవంటిదిగాదు. ఇంగ్లీషు కన్నడము హిందుస్థానీ తెలుఁగు ఈ నాలుగుభాషలయందును దగినపాండిత్యముగలిగి చాతుర్యమూలంబులగు సర్వలక్షణంబులతో దేశమర్యాదలన్నియు నెఱింగినకవి తెలుగు కవిత్వంబునకేమి కొఱంతకలుగును.

శ్లో. శక్తిర్నిపుణతాలోక శాస్త్రకావ్యాద్యవేక్షణాత్
కావ్యజ్ఞశిక్షయాభ్యాస ఇతిహేతుస్తదుద్భవే.

సహజంబగు పూర్వజన్మ సంస్కారము మొదటిది తరువాత దేశావేక్షణము శాస్త్రావేక్షణము కావ్యావేక్షణము పిదప కావ్యకర్తలయొద్ద కవితారచనాపాటవాభ్యాసము. ఇవియున్న కవి కవిత్వంబునకేమిలోటు. పదలక్షణమెరుంగక యౌచిత్యము సర్వపూజ్యమై యతిప్రాసములుమాత్రముగూర్చి కవులమనిపించుకొనుచు వెఱ్ఱిమొఱ్ఱి పద్యంబులువ్రాసిన పుస్తకములు వెల్లివిరిసిన యీపాడుకాలంబునఁ గవిత్వపు మంచిచెడ్డలు విచారించుటయె యొకకానిపనికాని యెక్కడనో నూటికి పదిమందిచొప్పునఁ బూర్వకవులతో సాటియగుకవులుమాత్రము లేకపోలేదు. ఆపదిమందిలో నీకవియు నొక్కఁడు. కవి నవీనుఁడని మాత్రము నుడువక యీగ్రంథంబును బూర్వకవి ప్రణీతమెయనినచో నందులకు సందియంపడువారెవ్వరు నుండరు. ఈకవి రచించిన కందరామాయణము తిలకించినచో నితనికభినవ తిక్కన యనుబిరుద మెవ్వరొసంగరు. పూర్వజన్మపుణ్యవిశేషంబునం జక్కనికూతు రుద్భవింపవలెఁగాని జక్కనిదానిం గనవలయునని కుతూహలపడి యెవ్వరు కనఁగలరు. అట్లుదయించినను దానికి దేశకాలముల కుచితంబులగు

నడవడులు కఱపి యుచితంబులగు నలంకారములు కైసేసిన మెత్తురుగాని యన్యథా మెచ్చరు. అటులున్నను దానికి వ్యభిచారము చౌర్యము మొదలగు గుణములుదయించిన నున్నదంతయు హాస్యాస్పదముకాకపోదు. కావున గృహస్థునకు నిర్దుష్టయు సర్వగుణభూషితురాలు నగు కూతురుండుట యెంతటియఋదో కవి కవితయు తాదృశయగుట యంతటియఋదు. కర్ణరసాయనముసేయు నొకపద్యమునకున్నవిలువ పొల్లుపద్యముల వేయింటికయిన నుండదు. ప్రతిపద్యంబునందును గ్రొత్తయొత్తుబడి పదముల పొందిక రసానుగుణౌచిత్యము భంగ్యంతరకథననైపుణ్యము వర్ణనాచమత్కారము వ్యంగ్యవైశద్యము మొదలగు కవితకుఁ గావలసిన పరికరమంతయు నీయమాత్యకవికిఁబూర్వపుణ్యవిశేషంబున నలవడినది. ఈచిన్నిపొత్తంబునఁ దత్తద్గుణపూరితంబులగు పద్యంబుల నిందు వేఱ కనపఱచుట యనావశ్యకమని యాభారము చదువరులకే వదలినాము.

సీ. చంద్రుఁడెవ్వరికైనఁ జల్లఁగానుండడా పద్మాలభాగ్యమాపాటిగాక

యన్నట్లసూయచేసంతసింపనివారిపాపకర్మమునకు మేముత్తరవాదులముకాము. కాని సర్వవిధములనిక్కవి కవితాకన్య ధన్యయనుటకు మేము వెనుదీయము. కవిదీర్ఘాయుష్మంతుడైసజ్జనకర్ణరసాయనముసేయు నిట్టియుత్తమప్రబంధములు రచించుచు దెల్గునాటి నియోగులకుంగల కవిప్రాభవము వెల్లడిసేయుగాతయని భగవంతునిం బ్రార్థించుచు నింతటితో విరమించెదము.

30-5-09,
కాకినాడ.

ఇట్లు,
శతావధానులు,
తిరుపతి వెంకటేశ్వరులు.

శ్రీరస్తు,

శ్రీరామచంద్రాయనమః.

ఉమాపత్యభ్యుదయమను,

కామినేనివంశచరిత్రము.

శ్రీ శుభ్రాంశుకళావిభూషితజటో ♦ ష్ణీషంబు గంగాభవా
నీశుద్ధాంతముసేసిహైమవతినిం ♦ దేహార్ధమందుంచిభృం
గీశాదుల్గొలువంగఁగొల్వయిప్రజా ♦ భీష్టంబులంగూర్చు
గౌరీశుం డాఁదట మాయుమాపతి ధరా ♦ ధీశుంగృ
పం బ్రోవుతన్.

చ. ఒకవనసూకరంబుకొఱ ♦ కుద్ధవిడిం జగడించి రాజబా
లకు నలయించు శేకరుణ ♦ లాఁ గిఁకఁ జాలును లెం డటంచు భ
ర్తకు ద్దయ పుట్టఁ బల్కి బలి ♦ తం బగు పాశుపతంబు సవ్యసా
చికి నొడఁగూర్చు శాంభవి ప్రి ♦ సిద్ధగుణుం గృతిభర్త నేలుతన్.

ఉ. పాలసముద్రమందు వలి ♦ పంపువటచ్ఛదశయ్య నాదిమ
వ్యాళఫణోపధానసము ♦ దంచితుఁడై నిదురించు చుండి లో
కాళి భరించుకార్య మెద ♦ హత్తిన మేల్కని లచ్చిచెక్కుట
ద్దాల మొగంబుఁ జూచుకొను ♦ దైవముమాకృతిభర్తఁబ్రోచుతన్.

చ. ఇరుగడలన్ సితోత్తమమ ♦ దేభయుగంబు విశుద్ధవాఃప్రపూ
ర్ణరుచిరకుంభసంయుతక ♦ రంబులతోఁ గర మొప్పఁ గా జగ
ద్భరణధురీణ యై యమర ♦ భామలు గొల్వఁగఁ బద్మపీఠి సు
స్థిరత నెసంగులక్ష్మి దయ ♦ సేయుత మాకృతినాథుకోర్కులన్. 4

చ. అమలమనస్సరోవరవి ♦ హారపరాయణరాజహంసర
త్నము సతి తాను నెక్కి పను ♦ నాల్గుజగంబుల నాత్మసృష్టిచి
త్రములనుచూచుచుం గడుము ♦ దం బెసఁగ న్విహరించుశారదా
రమణుఁడు మాకృతీశునిఁ జి ♦ రాయురనామయుఁ జేసి ప్రోవుతన్.

సీ. పున్నమజాబిల్లిఁ ♦ బురణించుమోమునఁ
జిరునగ వల్లలఁ ♦ జివురు లొత్తఁ
దేఁటిముత్తముల నం ♦ దించునల్లనినును
తురుమునఁ దావమొగ్గ ♦ విరియు చుండఁ
గనికరంబులకుఁ డి ♦ కాణ మై యొప్పారు
నిండుకన్గవఁ గనీ ♦ నికలు కదల
నానందమున నుబ్బు ♦ నందంపుఁజనుదోయి
నలరారు వీణె లా ♦ స్యంబు సేయఁ

తే. జేఁ జిలుక పాడ రాయంచ ♦ చిందు లాడ
నలువ ముద్దాడ నెచ్చెలు ♦ లెలమిఁ జూడ
సొలపు గుమి గూడ గానంబు ♦ సలుపు ప్రోడ
మాకృతీశు మనుచుత బ్రే ♦ మంబుతోడ. 6

చ. కవి యన నిట్టు లుండఁ దగుఁ ♦ గావ్యమునా నిటు లుండనోపు స
త్కవితకుమార్గ మియ్య దిది ♦ గ్రంథములన్ రచియించుత్రోవయి
య్యవి తగులక్ష్యలక్షణము ♦ లం చెఱిఁగించిన పుణ్యవంశప
ద్భవులను సంస్కృతాంధ్రకవి ♦ తారచనాఢ్యుల సంస్మరించెదన్.

ఉ. కవి యన నొల్ల రేని మఱి ♦ కావ్యముల న్విన నొల్ల రేని స
త్కవితను గారవించుటయుఁ ♦ గా దని పల్కుదు రేనిఁ గైసరుల్
చెవ్రులకు ముల్కు లేనిఁ దమ ♦ చిత్తము గాని మహాత్ములార నా
కవితను నన్ను నెంచ కను ♦ కంపమెయిం దగ నాదరింపుఁడీ. 8

వ. అని యిట్లు సర్వప్రపంచకారణభూతులగు నాదిమదంపతులం గృతి
పతికి శ్రేయఃప్రసాదోన్ముఖులం జేసి కవితాప్రపంచంబునకుమహో
పకారు లగు నగణ్యపుణ్యమూర్తులమహాకార్యంబు లుగ్గడించి కవి
ధురావహులదృష్టిదోషంబు కృతి కంట కుండఁ గాపు సేసి మదీయ
కవితాలహరిం బ్రవహింపఁజేయందగు తెఱంగాలోచింపుచున్నంత.

శా. హిందూదేశపు ముఖ్యరాష్ట్రములలో ♦ నెంతేనిఁ బేర్వాసిచే
సందీపించు నిజాము రాజ్యమునకున్ ♦ సామంతసంస్థాన మ
స్పందశ్రీకము దోమకొండ యనఁ గా ♦ భాసిల్లు రాజ్యంబు దా
నిం దా నేలు నుమాపతిప్రభుఁడుకా ♦ మ్నేన్యాన్వయుం డాదృతిన్.

ఉ. ఆవరనాథచంద్రుఁడు మ ♦ హావిభవం బెసలార నున్నతా
స్థానమునందుఁ గొల్వయి ప్ర ♦ సన్నమనంబున నన్నుఁ గాంచి స
న్మానన మొలర్ప భ్రాతృసుత ♦ మంత్రిపురోహితమిత్రవర్గ మెం
తే నుతియింప ని ట్లనె ప ♦ మిగ్ధసుధామయవాక్యధోరణిన్.

మ. మును గద్వాలనృపాలశేఖరుఁడు మి ♦ మ్మున్ మాకుఁ జూపించిమీ
యనఘం బైనకవిత్వసంపద మహీ ♦ యఃప్రీతిఁ గొండాడఁ గా
విని మించే నొకసత్కృతిం బడసి పృ ♦ థ్వీం గీర్తిఁ బొందంగమా
మనమం దువ్విళులూరు చుంటి మది సం ♦ ప్రాప్తించె నీనాటికిన్. 12

మ. విని యున్నారుమదన్వవాయమునఁ ద ♦ ద్విఖ్యాతియుం దానియం
దున జన్మించిన సుప్రసిద్ధపురుష ♦ స్తోమంబుమ న్వా రొన

ర్చినకార్యంబులుఁ దత్కథల్ వినుటకుం ♦ జిత్రంబు లౌఁ గానవా
నినిఁ గావ్యంబుగఁగూర్చిమీారుమముమ ♦ న్నింపందగుం బ్రీతితోన్

ఉ. ఔ నని సత్కవిప్రతతి ♦ యాదల లూపఁ గఁ గ్రొత్తచిన్నిపూఁ
దేనియచాలు చాలుకొనఁ ♦ దీయని మేల్కుడికార మొప్పుచున్
మీానయగారవుం గవిత ♦ మించెడుఁ గాన మదీయవంశము
ద్దాన నలంకరించి మము ♦ ధన్యులఁ జేయుట మీాకు నెప్ప దే.

చ. సరసకవిత్వవైభవవి ♦ శారదు లై నుతి కెక్కినట్టి యా
తిరుపతివేంకటేశ్వరుల ♦ దీనికి ము న్నియమింప వారు నన్
మరిమరి చెప్పి రిందులకు ♦ మాకు ను మీాకు ను మిత్రుఁడౌ ప్రభా
కరకవి యే సమర్థుఁ డని ♦ కావున మీా కిది తప్ప దెప్పుడున్. 15

మ. అని న న్నాదర మొప్పఁ గా సవినయుం ♦ డై పల్కు రేపిళ్ళగో
త్రుని విఖ్యాతచరిత్రుఁ గామసమగా ♦ త్రున్ సోమభూపాలపు
త్రు నుమాపత్యభిధానరాడసమనే ♦ త్రున్ లచ్చమాంబాకళ
త్రుని సద్వంశపవిత్రుఁ గాంచి మది సం ♦ తోషంబుమల్లాడఁగాన్.

ఉ. భూపకులావతంసమ యు ♦ పూర్వదయాంసలబుద్ధితోడ మీా
రీపగిది న్ననుం బలుకు ♦ టెంత యుఁ బ్రేమముపొంటె సుండు మే
ధాపరిశాహమందు నను ♦ దాఁటుదు రెంద ఱో వారి మాని న
న్నీపని సేయు మంట కృత ♦ కృత్యునిఁ గా ననుఁ జేయుటే కదా.

సీ. కరుణాకటాక్షవీ ♦ క్షాప్రాపితాశ్రితే
ప్సితుఁడు సోమేశ్వర ♦ క్షితిధవుండు
సతతధర్మైకని ♦ ష్ఠాగరిష్ఠహృదంత
రాళుం డుమాపతి ♦ రాయమౌళి
అతులకీర్తిపవిత్రిణి ♦ తాఖిలాదిత్యస
మూహుఁ డన్నారెడ్డి ♦ భూవరుండు

ప్రాలేయశైలాత్మ ♦ జాలోలవరపదా
బ్జాతభక్తుండు రా ♦ జన్ననృపతి

*తే. తండ్రి యునుఁ దండ్రితండ్రి యుఁ ♦ దండ్రితాత
తాతతాత యు నుం గాఁగఁ ♦ దనరు నీదు
ధన్యతమ మైన వంశావ ♦ తరణమహిమ
సుకవి వర్ణింప జన్మతా ♦ రకముగా దే. 18

సీ. పార్వతీనాథస ♦ త్పదపంకజోపాస
నం బిన్నఁ బెన్నిధా ♦ నంబు మీాకు
దేవభూదేవప్రి ♦ సేవాచరణమన్నఁ
బండువపైని ప ♦ బ్బములు మీాకు
నాశ్రితసుజనలో ♦ కార్తిఁ బాపుటయన్న
నమరిననిత్యకృ ♦ త్యములు మీాకు
నహితరాజన్యగ ♦ ర్వాతిరేకము మాన్ప
పని యన్నఁ జేకొన్న ♦ వ్రతము మీాకుఁ

తే. దాతతంద్రులనాఁటిస ♦ త్పథముఁ బట్టి
నడుచు టది యిష్ట మైనట్టి ♦ నడత మీాకు
నట్లు నుతి కెక్కినట్టి మీా ♦ యన్వయంబు
సుకవి వర్ణింప జన్మతా ♦ రకము గాదె. 19

సీ. ప్రతి లేని నీపరా ♦ క్రమమున కానబా
బున కీ వొసంగిన ♦ పులులుసాక్షి
జత లేని నీమహై ♦ శ్వర్యంబునకు నీవు
తూఁగిన బంగారు ♦ తులలుసాక్షి

---

* కృతినాథుఁ డగు శ్రీ రాజా ఉమాపతిరావు బహద్దరు జమీందారుగారి జననము 1266 హిజిరీ [illegible] రాచరికము ప్రారంభము.

591 / 1857   591 / 1897

యెన లేని నీజగ ♦ దీశ్వరభక్తికి
సత మిాపు సల్పును ♦ త్సవము సాక్షి
సామ్యంబు లేని నీ ♦ జనకభక్తికి నీవు
ప్రేరేచినట్టి యీ ♦ కృతి యె సాక్షి

గీ. పురుడు లేనట్టి నీతపఙ్గ ♦ పుణ్యమునకు
వితతసన్మార్గులైన నీ ♦ సుతులు సాక్షు
లట్టి నుతికెక్కినట్టి నీ ♦ యన్వయంబు
సుకవి వర్ణింప జన్మతా ♦ రకము గాదె. 20

సీ. జానపదులచేత ♦ సౌధము ల్గట్టించి
శిల్పశాస్త్రంబును ♦ నిల్పినాఁడ
* వరదము ల్గట్టించి ♦ హరిహరోత్సవములు
ప్రత్యబ్ద మభివృద్ధి ♦ పఱచినావు
హయరత్నలక్షణ ♦ వ్యాసంగమున మంచి
పే ర్వాసి కెక్కి దీ ♦ పించినావు
§ నవ్యవిక్రముఁడవై ♦ నైజాముచే మహా
బలవంతబిరుదంబు ♦ వడసినాఁడ

గీ. విండియాచక్రవర్తిసు ♦ తుండు చూడ
వచ్చినప్పుడు పులులను ♦ బట్టి తెచ్చి
పసదనం బిచ్చి మెప్పులు ♦ వడసినావు
కీర్తిసాంద్ర యుమాపతి ♦ క్షితితలేంద్ర. 21

---

* 1324 సం॥ లో రథనిర్మాణము.

§ హిజిరీ 1316 సం॥లో నవాబుగారి జన్మోత్సవమునాఁడు మహాబలవంత బిరుద మియ్యఁబడెను.

చ. అతికుశలత్వ మొప్ప మృగ ♦ యావిహృతిం జెలరేగి పేరు లి
ద్భుతపడుచుండ బెబ్బులులు ♦ ముప్పదికెక్కుడు గొట్టి లోకవి
శ్రుత మగుపేరు గంటి వతి ♦ శూరుఁడ వశ్వపరీక్షయందు నీ
చతురతకున్ సమానమె యె ♦ సంగదు రాజ యుమాపతీశ్వరా.

చ. అనయము నుత్తమాగ్రజన ♦ హస్రములన్ ఘృతపూపభక్ష్యభో
జనములఁ దృప్తిఁ జేయుదువ ♦ జస్రము శ్రీభగవంతుచింతనం
బెనయుదు గానలోలమతి ♦ వెందు ను నీచెవిసోంత దైవకీ
ర్తనములు గాయకు ల్బహువి ♦ ధాల నొసర్పక కూర్కవెప్పుడున్.

చ. హరిహరదేవసద్మముల ♦ నంతములేని మహోత్సవంబు లే
ర్పఱచి రథోత్సవంబులలో ♦ అంత యుఁ దీరఁ గఁ దేరు లంబరం
బౌరసెడు కేతనంబులన ♦ మోహమునో వెలయించి తరడిక్రికి
న్నరపతి వాత్మజన్మకర ♦ ణీయసమస్తమహోపకారముల్. 24

సీ. పరిజలసంకటము లో ♦ ప్పరికింప కవ్వాని
నురవుమై పాపు మ ♦ హెూాద్యమములు
నతివృష్ట్యనావృష్టు ♦ లార్తిసేయక యుండ
సస్యముల్ కాపాడు ♦ సాధనములు
తల మిాఱునట్టి ప ♦ న్నులు లేక కాపులఁ
బాలించునట్టి యు ♦ పాయములును
నవని నెల్లరను వి ♦ ద్యావంతులు గఁ జేసి
యజ్ఞాన మడఁచు ప్రి ♦ యత్నములును

గీ. నహరహముఁ జేసి సర్వాంస ♦ హాధిపత్య
భారము వహించి యిట్టి భూ ♦ పాలుఁ డెందుఁ
గలఁడనెడుశంక వర్ధిల్ల ♦ వెలసి తౌర
కీర్తిసాంద్ర యుమాపతి ♦ క్షితితలేంద్ర. 25

సీ. తల మీఱునట్టి వ్య ♦ ర్థపువెచ్చములు సేసి
ఋణపడినట్టి భూ ♦ మీశు లెల్ల
పూర్వమతాచార ♦ ము లె కూడ వని ప్రజా
వైషమ్య మొందిన ♦ ప్రభువు లెల్లఁ
బన్నులఁ బెంచి యా ♦ పన్నులఁ గోపుల
రక్తంబు పీల్చెడు ♦ రాజు లెల్ల
సర్కారువారిప ♦ తుము వారినిఁ దృణీక
రించి పెంపఱిన పా ♦ ర్థివుల నెల్ల
గీ. నిన్ను నీరాచరికమును ♦ నీయశంబుఁ
గాంచి మతి గాంచి కడు మేలు ♦ కాంచునట్లు
ధరణి నేలితి నిస్తంద్ర ♦ తావిశిష్ట
కీర్తిసాంద్ర యుమాపతి క్షితితలేంద్ర. 26
సీ. బొబ్బ వెట్టినఁ జాలు ♦ భూలోక మెల్లను
నడలఁ గొట్టెడు పెద్ద ♦ వ్యాఘ్రములను
నెగిరినఁ జాలు నీ ♦ రేడులోకములు హు
టాహుటిం జుట్టు ఘో ♦ ట్టాణములను
దెఱచినఁ జాలు దీ ♦ ధితులచే దిక్కులు
పటువణించెడు రత్న ♦ పటలములను
గూరుచుండినఁ జాలుఁ ♦ గుదు పింత యును లేక
యతిసౌఖ్య మొసఁగు శ ♦ తాంగములను
గీ. హైదరాబాదుబాదుషా ♦ యయి ప్రసిద్ధిఁ
గన్న మీర్మహబూబలీ ♦ ఖానుబహదు
రునకుఁ బసదన మొసఁగి ని ♦ రుపమకీర్తిఁ
గాంచితివి భువి నింతియె ♦ కాక మఱియు. 27

గీ. లార్డుమింటోప్రభుం డెడ్డు ♦ వర్డుసార్వ
భౌమునకుఁ బ్రతినిధి గ ని ♦ జామురాజ
ధాని కేతెంచినప్పు డా ♦ హ్వాన మొసఁగి
నిన్ను మన్నించెఁ దోడిమ ♦ న్నీలు పొగడ. 28
గీ. అన్న మోరామచంద్రయం ♦ చాకలి గొని
వేనవేల్ ప్రజ కరువులో ♦ వేధపడఁ గఁ
జేరి యన్నం బొసంగి పో ♦ చితివి వారి
నెల్ల నీసాటినెరదాత ♦ లెవరు గలరు. 29
గీ. ఏండ్లు పూండ్లు గ నార్జించి ♦ యిడిన ధనము
*తోడ వే తులాభారంబు ♦ తూఁగి యట్టి
ధనము నెల్లను బ్రాహ్మణ ♦ తతికి ధారఁ
బోసి యిహపరసాధన ♦ ములను గంటి. 30
గీ. ధరణిసురకోటి వివిధసం ♦ తర్పణములఁ
దన్పి లోకైకవిఖ్యాతిఁ ♦ దనరినావు
కృతయుగపుచర్యతోడ వ ♦ ర్తించినావు
కీర్తిసాంద్ర యుమాపతి ♦ క్షితితలేంద్ర. 31
సీ. తల్లిదండ్రులకు నెం ♦ తయు ననుంగుంగూఁతు
రత్తమామలకను ♦ వైన కోడ
లప్పసెల్లెండ్ర క ♦ ల్లారుముద్దులతోఁడు
నేరాండ్రకింపైన ♦ యీఁడుజోడు
వదినెల కెల్ల న ♦ బ్రంబైన మఱదలు
మఱదండ్ర కెల్ల బ్రే ♦ మంపు వదిన

---

* హిజరీ 1323 తులాభారము.
1914

బావమఱుదులకు ♦ భయభక్తి గలదాన
యాత్మజులకు గార ♦ మైన తల్లి

గీ. పతికిఁ బ్రాణసమాన యౌ ♦ భార్య బంధు
వర్గమున కెల్ల నెయ్యంబు ♦ వరలు చుట్ట
మనఁగ నుతిఁ గాంచె నీకు న ♦ ర్ధాంగలక్ష్మి
యాశ్రితులకల్పవల్లి ల ♦ చ్చవ్వతల్లి. 32

సీ. అశ్వశిక్షణమున ♦ నతికుశలుండు వి
ద్యామూర్తి బహువిధ ♦ యస్వభావుఁ
డఖిలపుణ్యక్షేత్ర ♦ యాత్రాచరణపవి
త్రుఁడు మహాశూరుండు ♦ రుప్రతాప
మూర్తి తేజోనిధి ♦ కీర్తిమంతుఁడు సుగు
ణములకు విడిది స ♦ న్మార్గవర్తి
దేవభూసురభక్తి ♦ చే వరలెడువాఁడు
విబుధసన్నుతుఁడు వి ♦ వేకశాలి

గీ. బంధుగులయందు మిత్రుల ♦ యందు మిగుల
దయ గలిగి యొప్పువాఁడు స ♦ త్యనిరతుండు
వితరణఖని యన్నారెడ్డి ♦ విభుఁ డనంగ
నీమొదటితమ్ముఁ డతని వ ♦ ర్ణింపఁ దరమె. 33

గీ. పుట్టినింటికి మఱి యును ♦ మెట్టినింటి
కలవరచె వాసి వన్నెయు ♦ నతని సాధ్వి
యతిసదాచారసంపన్న ♦ యఖిలధరణి
సజ్జనుల కాకులోబువ్వ ♦ జానకవ్వ 34

సీ. తల్లిదండ్రులయెడఁ ♦ దనయులు తనయుల
యెడఁ దల్లిదండ్రులి ♦ ట్లెసఁగ వలయు

గురువులయెడ శిష్య ♦ కోటి శిష్యులయెడ
గురువులు నీరీతి ♦ నెరయవలయుఁ
బెనిమిటులయెడఁ ♦ బెండ్లాలు పెండ్లాల
యెడఁ బెనిమిటు లిట్టు ♦ లెసఁగవలయు
రాజులయెడఁ బ్రజ ♦ ప్రజయెడ రాజులు
నిప్పగిదిని లెస్స ♦ నొప్ప వలయు

గీ. ననునటులు లోకమునకు ల ♦ క్ష్యమయి యొప్పు
నడవడి పొసంగ నుతి కెక్కెఁ ♦ బుడమిలోన
ధన్యతమమూర్తి నీచిన్న ♦ తమ్ముఁ డైన
రాజరాజేశ్వరాఖ్యధ ♦ రావరుండు. 35

*సీ. అసమాన మగుమహా ♦ జనవంతబిరుదంబు
ప్రభు వైననైజాము ♦ వలనఁ బడసి
సేతువారాణసీ ♦ క్షేత్రాదులను గొల్చి
యతిధర్మశీల రం ♦ గవ్వయందు
లలితమూర్తులఁ బుత్రి ♦ కల నల్వురను నొక
సుగుణసంపన్నుని ♦ సుతునిఁ గాంచి
యందు రెండవపుత్త్రి ♦ యైన శ్రీసౌభాగ్య
వతిసంగవాఖ్యకు ♦ వలయనేత్రి

గీ. నాత్మకూరవరచింతసిం ♦ హాసనాధి
పతికి శ్రీరామభూపాల ♦ వరున కొసఁగి
పెండిలియొనర్చిరాజేశ్వ ♦ రుండు మిగులఁ
బావనములొనరిచె రెండు ♦ వంశములను. 36

* హిజరీ 1316 సం॥లోన బిరుదమియ్యఁబడెను.

1907

గీ. ఆంధ్రహూణాంగిలేయభా ♦ షాభ్యసనము
నందు మిగులఁబరిశ్రమ ♦ మందు చున్న
వాఁ డతనిపుత్త్రరత్నంబు ♦ బాలుఁ డయ్యె
నతికుశలబుద్ధి రామేశ్వ ♦ రాహ్వయుండు. 37

క. నీయనుఁగుచెల్లె లుమ్మవ
శ్రీయుతు ధర్మాత్ము శుభ ♦ చరితు వితరణ రా
ధేయు వరియించె దేవ
ప్రియుఁ గద్వాలరామ ♦ పార్థివతిలకున్. 38

చ. ధవళయశోభిరాముఁడు స ♦ దాశివరాయఁడు రాఘవేంద్రభూ
ధవతనయుండు నీకుఁ బిన ♦ తండ్రికుమారుఁ డనూనధర్మశా
స్త్రవిహితవర్తనుం డనుఁగు ♦ దమ్ములకంటెను బ్రీతి గూర్చువాఁ
డు వితతదానధర్మపరు ♦ డుం గులదీపకుఁ డాతఁ డెంతయున్. 39

చ. ఇతరమహీపతు ల్దన య ♦ దృష్టమునుం గొనియాడు చుండ నా
*యత "రణధీరవంత" బిరు ♦ దాంకము నైజముచేత నందివి
శ్రుతహయశాస్త్రకౌశలని ♦ రూఢి వహించి మహాస్త్రవిద్యయం
దతఁడు ప్రసిద్ధి కెక్కె మృగ ♦ యావిహృతిం గడు నేరు పేర్పడన్.

గీ. అవ్వసుమతీశుభార్య వెం ♦ కవ్వ సాధ్వి
యఖిలసద్గుణజాల ద ♦ యావిశాల
ధర్మకార్యాతిలోల వి ♦ తరణశీల
యొసఁగుఁ బత్యనుకూల బా ♦ లేందుఫాల. 41

సీ. విద్య యుండెడిచోట ♦ వినయ ముండ దటంచుఁ
బెద్దలు వచియించు ♦ సుద్దు లెల్ల

* హిజరీ 1316 సం॥లో నీబిరుద మీయఁబడెను.

197

ద్రవ్య ముండెడిచో వి ♦ తరణ ముండ దటంచుఁ
బండితు ల్పలికెడు ♦ పల్కు లెల్ల
నాకృతి గలచో గు ♦ ణాళి యుండ దటంచుఁ
జదువరు లెప్పు శా ♦ స్త్రంబు లెల్ల
ప్రభుత యుండెడిచో స ♦ రసత యుండ దటంచుఁ
బ్రాజ్ఞులు నుడివెడు ♦ బాస లెల్ల

గీ. దబ్బరలు సేసి సృష్టిక ♦ ర్తకు నెసంగు
నగడు పోఁగొట్టఁ గలిగె నీ ♦ యగ్రసుతుఁడు
రాజరాజేశ్వరుండు వి ♦ రాజమాన
సర్వసుగుణాన్వితుండు వి ♦ స్తారయశుఁడు. 42

ఉ. పారసిబాసయందునఁ బ్ర ♦ బంధముల న్రచియించినాఁడు సాం
పారఁ గ హూణభాష మఱి ♦ యాంధ్రమునం గడిదేఱినాఁడు వి
స్తారదయాసమగ్రుఁ డతి ♦ శాంతుఁ డదంభుఁడు దేవభూమిబృం
దారకభక్తుఁ డాతని క ♦ తం డె సద్వృత్తుఁడు పెక్కుభంగులన్. 43

ఉ. ఉవ్విన నత్తమామలను ♦ నోమెడుకౌశలము న్నిజేశునిన్
మవ్వపుఁబ్రేమతోఁ గొలుచు ♦ నాడెము దేవునిభక్తిమోద మున్
నివ్వటిలన్ మదిం గొలుచు ♦ నేరుపు నీపెదకోడ లైనరా
జవ్వనుఁ జూచి నేర్పఁ దగు ♦ శారదకు న్సిరికిన్ భవానికిన్. 44

గీ. ఆమె కడుపారఁ గాంచిన ♦ నీమనుమలు
రమణ సోమేశ్వరుండు ను ♦ రాఘవేంద్రుఁ
డెనసి నీతండ్రిపినతండ్రు ♦ లను సమస్త
విధములను మఱపించుచు ♦ వెలసిరిపుడు. 45

సీ. ఇటు పుట్టుసూర్యుఁ డిం ♦ కెటు పుట్టె నేనియు
నన్నృతంబు పల్కునఁ ♦ జొనుప డనిన

ధరణి యాకాశంబు ♦ తలక్రిందు లైనను
జేయి సాచిన వెన్క ♦ దీయఁ డనిన
నేడు సముద్రమ్ము ♦ లేక మై పొంగిన
నెదురించు నరికి వె ♦ న్నీయఁ డనినఁ
బగట నే చుక్కలు ♦ ప్రభవించె నేని యుఁ
దల్లితండ్రులమాట ♦ దాఁటఁ డనిన
గీ. నీద్వితీయసుతుం డయి ♦ నెగడు రామ
చంద్రభూపాలునకుఁ దక్క ♦ సాఁగు నెట్టు
లితరులకు శౌర్యతులితన ♦ క్రేశబద్ధ
దంతివరద మహాబల ♦ వంతబిరుద. 46

చ. తెలుఁగున పారసీని గడి ♦ దేరినవాఁడు ను హూణభాష యుం
దెలిసినవాఁడు కైసరుల ♦ తీయన కుప్పిళు లూరువాఁడు ని
ర్మలచరితుండు సత్కవిప ♦ రంపరకుం బెనుప్రాపు వేఁట న
గ్గలిక గలండు బెబ్బులుల ♦ కంటికి గొంగ యతండు చూడఁగన్.

ఉ. పల్కులు కండచక్కెరలు ♦ భావము మెత్తనివెన్న యొప్పులం
జిల్కెడు రూపసంపదలు ♦ చిల్కహుమాయివజీరు మీఱు వే
పల్కులు పల్క నేటికి స్వ ♦ భావ మె మేటిసుధాప్రసార మీ
ముల్కున రామచంద్రవిభుఁ ♦ బోలినపూరుషవర్యుఁ డుండు నే.

ఉ. పిన్నతనాన నింతటివి ♦ వేకము గల్గి చరించు కన్నె యెం
దున్నది యత్తమామలఁ బ్రి ♦ యుండునుఁ జేసినపున్నెమంచులో
నన్నులమిన్న లెల్లఁ గొని ♦ యాడఁగ వేంకటలక్ష్మమాంబ వి
ద్వన్నుత రామచంద్రనర ♦ పాలశిరోమణిభార్య యొప్పెడున్. 49

క. పతిసేవ దేవగురువి
ప్రతతిసమర్చనము నన్ని ♦ రాహారాది

వ్రతములు లేని దినము లీ
క్షితిలో నాపుణ్యసతికిఁ ♦ జేకుర వెందున్. 50

గీ. నీతృతీయకుమారకం ♦ తీరవుండు
వెంకటేశ్వరరాయండు ♦ పిన్నవాఁ డె
య్యయ్యుఁ దెనుఁగు ను నింగ్లీషు ♦ యవనభాష
యభ్యసించుచు నున్నాఁడు ♦ సభ్యుఁ డతఁడు. 51

వ. ఇట్టి సుప్రసిద్ధంబగునెగడికె వడసి యవక్రపరాక్రమమున నసదృశు లై
సదాచారసంపన్ను లై దేవబ్రాహ్మణభక్తి గలిగి యార్యధర్మంబు
లను బరిపాలించుచు జగదేకవిఖ్యాతిం గన్న నీవంశంబువారికథ
వ్రాయుటకన్నఁ గరణీయంబు కవితల్లజుల కెయ్యది గల్గుఁ గాన
మీరు కోరిన కావ్యంబును విరచింపం దీయకొనినాఁడ మీయాశ
యంబులఁ దీర్ప నాకు నత్యుత్సాహంబు వొడము చున్నయది చె
ప్ప నేల యింతకు మున్న నీకుమారరత్నం బగు రామచంద్రరాయ
నివలనఁ బ్రోద్బలంపంబడి యీకృతిం గొంతవరకు వ్రాసి యే యు
న్నాఁడ. అది యెట్లు సంభవించె ననిన వినుము. 52

సీ. విద్యయం దభిరుచి ♦ నెలసి సత్కవు లన్నఁ
గావ్యంబు లన్న న ♦ గ్గలపు గౌర
వంబున మన్నించు ♦ వాఁడు గావున రామ
చంద్రరాయఁడు బాల్య ♦ సఖుని నన్ను
సత్కరింపఁగ నెంచి ♦ సదయుఁ డై పిలిపించి
తాతముత్తాతల ♦ తరమునుండి
తాళదళంబులఁ ♦ దగిలి చీకుచు నున్న
కావ్యరత్నంబును ♦ కానుపించి

గీ. వగచి విద్యకు వచ్చిన ♦ పాటు సూపి
యూరు వీనిని మరల వ్రా ♦ యించి ముద్రి
తం బొనర్పుఁడు వలయు వి ♦ త్తం బొసంగు
వాఁడ నని చెప్పి మఱి యును ♦ బలికె నిట్లు. ౫౩

మ. అవనిన్ రాజ్యమె యున్న నేమి భుజశౌ ♦ ర్యంబున్న నేమెంతయున్
స్తవనీయార్జవ మున్న నేమి బహువి ♦ త్తం బున్న నే మున్న నే
మి వివేకంబు ను విద్యావైభవమునుం ♦ బేరుం బ్రతిష్ఠాదు ల
య్యవి లోకంబున నిల్చు నే సుకవికా ♦ వ్యస్థంబు లే కానిచోన్

గీ. కాన మాతండ్రిఁ గృతినాథుఁ ♦ గా నొనర్చి
కావ్య మొక్కటి మావంశ ♦ కథనుఁ దెలుపు
నది గ నొడఁగూర్చి మముఁజరి ♦ తార్థులు గను
జేయుఁ డని నీసుతుఁడు ప్రీతిఁ ♦ జెప్పె నాకు. ౫౫

ఉ. కావునఁ బద్యగద్యయుత ♦ కావ్యముకమ్మని తేనె లొల్కు శ
బ్దావళితోడఁ గూర్చి భవ ♦ దన్వయసత్కథఁ దెల్పునట్లు గా
నే విరచింతుఁ గైకొనుము ♦ నీకు శుభం బొడఁగూరు లోకసం
భావితసద్గుణాన్విత యు ♦ మాపతిరాయ ధరాధిపాగ్రణీ. 56

వ. అని పల్కి తద్దత్తకర్పూరతాంబూలం బంగీకరించి.

క. ఏతాదృశసత్కులసం
జాతునకు ను సుకవిపారి ♦ జాతమ్మున క
బ్జాతనయనపదసరసీ
జాతాంచితవిమలచిత్త ♦ జలజాతునకున్. 57

క. వితరణఖనికిఁ బరాక్రమ
జితతరణి కరాతిమత్త ♦ సింధురసృణికిన్

మతి శేషఫణికిఁ గీర్తిన్
ద్యుతిహసితమృగాంకఘృణికి ♦ నురునృపమణికిన్. 58

క. ధీరునకు దీనజనమం
దారున కసమశరశ్రీ ♦ తనయసదృశా
కారునకుఁ దోలితతులా
భారునకు నిరుపమసత్కృ ♦ పాసారునకున్. 59

క. అర్యమసమ తేజునకు న
హార్యస్థైర్యునకు ఘోట ♦ కారోహణచా
తుర్యునకు సతతనవప
త్త్రార్యాంచత్ప్రఘుణునకు న ♦ తులధైర్యునకున్. 60

క. సోమేశ్వరసుతునకు నై
జామసమర్పితశతాంగ ♦ సామజతురగ
స్తోమునకు విభవజితసు
త్రామునకున్ దోమకొండ ♦ ధరణీశునకున్. 61

క. శాంతునకు హయకళాశే
వంతున కసమానధైర్య ♦ వంతునకు యశః
కాంతికకుబంతునకు ధీ
మంతునకు నుమాపతిక్షు ♦ మాకాంతునకున్. 62

వ. అభ్యుదయపరంపరాభివృద్ధి గా నే నొనర్పం బూనిన యీసద్గ్రంథం
బునకుఁ గథాక్రమం బెట్టి దనిన. 6౩

గీ. కమలనాభునినాభిప ♦ ద్మమునఁ బొడమె
నలువ నలువకు నిల గల్గె ♦ నిల యు రెండు

భాగములు సేయఁ బ్రాగర్ధ ♦ భాగమునను
దనరె భారతవర్షంబు ♦ దక్షిణమున. 64

ఉ. కట్టనికోట యై హిమన ♦ గంబు మహోన్నతకూటకోటిఁ జూ
పట్టెడు నుత్తరంబునను ♦ వార్నిధి గంగను సింధు గూడి చూ
పట్టెడుఁ బ్రాక్ప్రతీచులను ♦ భవ్యతరంబుగ దక్షిణాశఁ గ
న్పట్టెడు లంకకుం గపులొ ♦ నర్చిన సేతువు దాని కెల్లలై. 65

మ. రమణీయత్వము సత్త్వసంపదయు హ ♦ ర్మ్యవ్రాతముల్ భూరిర
త్నమహోద్దామఖనిప్రకాండమును నా ♦ నాభూధరోపేతభూ
భ్రమనోజ్ఞత్వ మశేషజాతిమృగపి ♦ త్సద్వ్యాధజీవాపగా
సముదాయంబులు గల్గి యీభరతరా ♦ ష్ట్రం బొప్పు నత్యున్నతిన్.

సీ. ఒకయూరినుండి వే ♦ ఱొకయూరు చనుటకై
ఘంటాపథంబులు ♦ గ్రాలుచుండ
నాపథంబులు తస్క ♦ రావృతంబులు గాక
భటులచేఁ గాపాడఁ ♦ బడుచు నుండ
నాభటు లొగ్గిదు ♦ ర్వ్యాపారములు సేయ
కుండ రాజులు కాచు ♦ చుండువారు
నారాజులం దతి ♦ గౌరవం బెసఁగ దీ
వింతురు మార్గణ ♦ వితతి మఱియు

గీ. నిరుగడల నీడకై చెట్లు ♦ వరుస లొప్పు
నచ్చటచ్చట డిగ్గియ ♦ లచ్చటచట
నుపవనంబులు ఫ్రలును ♦ నొప్పుచుండు
బాటసారులగమిసదు ♦ పాయమునకు. 67

సీ. సకలవర్ణంబులు ♦ సాంకర్యములు లేక
సదమలరీతి నై ♦ సంగునాఁడు
రాజాభిమానంబు ♦ ప్రజ కృషియును గల్గి
విద్యలు శాస్త్రము ♦ లెల్లయునాఁడు
రాజులొకై ప్రజ ♦ ప్రజలకై రాజులు
నుండొరు ల్బాసటౌ ♦ చున్ననాఁడు
తమతమవృత్తులఁ ♦ దవిలి యెల్లరు వాని
నొనర వృద్ధికిఁ దెచ్చు ♦ చున్ననాఁడు

గీ. దివ్యసౌధంబులును మఱి ♦ దివ్యవస్త్ర
ములును దివ్యాన్నమును దివ్య ♦ భూషణములు
వడసి తులఁదూఁగుచుండె సం ♦ పదలతోడ
భరతవర్షంబు హర్షసం ♦ పత్ప్రదంబు. 68

మ. మనకై సౌఖ్యము లెల్ల మాని యటవీ ♦ మధ్యంబునం గష్టభా
జన మైనట్టి తపఃప్రవృత్తిఁ గొని భి ♦ క్షామాత్రసంతుష్టులై
చను వీరత్యధికు ల్మహాత్ములు మనీ ♦ షావంతులం చన్యజా
తి నమోవాకము సేయఁ బొల్చు నతిభూ ♦ తి న్విప్రవర్ణం బిలన్.

మ. మనలం బిడ్డలఁబోలెఁ బ్రోతురుకృపా ♦ మగ్నాత్ములాత్మార్థమొ
క్కనిమేషంబునుఁ బోవనీయ రరివ ♦ ర్గం బన్న లేశంబు నం
జనివా రుగ్రభుజార్జితాయతయశ ♦ స్సంపన్నులీజోదులం
చనువాదంబు గడించియొప్పుదు రవా ♦ ర్యప్రాభవుల్ క్షత్రియుల్.

సీ. జనుల కష్టసుఖంబు ♦ లను విచారించుచుఁ
దగురీతి నెల్లయె ♦ ద్దడుల మాన్పి

మితరశ్మిఁ గొనుచు స్వ ♦ స్థితికిఁ బాత్రము లైన
వైభవంబులకు లో ♦ పములు లేక
నడుపుచు నాల్గువ ♦ ర్ణములకుఁ దగువృత్తు
లరసి తదుచిత వి ♦ ద్యాభివృద్ధి
యొసఁగ వర్తకము క ♦ రిసెనము గోరక్ష
ణము మొద లైన క ♦ ర్మముల శాస్త్ర

గీ. విధి గఁ జేయించి వేనవే ♦ ల్విత్తములను
దేశవృద్ధికి వెచ్చించి ♦ తేజ మొప్ప
మంచిమంత్రులబుద్ధులు ♦ గొంచు రాజ్య
పాలనము సేయు చుందురు ♦ ప్రభువులచట. 71

సీ. పడవ లోడలు పొగ ♦ పడవలు మొద లైన
యానంబు లెక్కి ప్ర ♦ యాణములను
జేసి దేశములు వీ ♦ క్షించి యూళులయందుఁ
బట్టణంబుల జన ♦ పదములందు
రాజధానులయందు ♦ రాజిల్లు ప్రజల యా
చారంబు లరయుచు ♦ వారి కెల్ల
వలయు వస్తువులు నే ♦ ర్పరు లగు తమవారి
వలనఁ గల్పించి త ♦ ద్వస్తుసమితి

గీ. నెగుమతులు సేసి లెక్కకు ♦ నెక్కు డైన
ధనము గడియించి తమవర్ణ ♦ ధర్మములకు
బాహిరము గాక దేవతా ♦ భక్తి గలిగి
యచట బేహారికోలము పొ ♦ ల్పొంచు మఱియు. 72

సీ. ఏసస్య మేనేల ♦ నేకాలమున నెట్టి
యెరువునఁ బండు నే ♦ యేపదార్థ
ములచేత నెంతెంత ♦ గలుగు లాభము వాని
కెనఁగుకష్టము వెచ్చ మెంతదాక
యని వితర్కించి వి ♦ ద్యామూర్తులగు బ్రాహ్మ
ణులఁ బోషకు లగురా ♦ జులను బేర
సారంబు లెఱిఁగిన ♦ యూరవ్యులను విమ
ర్శించి తద్ధితబోధ ♦ సేద్యగాండ్రు

గీ. పాడిపంటలబలుపుచేఁ ♦ బ్రబలి పన్ను
లడుగక యు మున్న దీర్చి సౌ ♦ ఖ్యములఁ దేలు
చంచి తాగ్రజ దేవతా ♦ ద్యర్చనములఁ
గడు నెసఁగి యొప్పు చుందురు ♦ కాపు లచట. 73

వ. ఇప్పగిది నన్యోన్యోపకారాయత్తచిత్తు లై స్వవృత్తులయం దభిమాన
గౌరవంబులు గలిగి నలుకోలములవారు నుఁ బరస్పరమైత్రిం బ్రవ
ర్తించు చున్నెడ. 74

సీ. బంగరు మొద లైన ♦ పలులోహములయందుఁ
జందనాదికకాష్ఠ ♦ జాతియందు
నేన్గుదంతములందు ♦ మృగశృంగములయందు
శిలలందు మణులందుఁ ♦ జెక్కడంపు
పనులచేఁ జెలువారు ♦ బహువిధవస్తువు
ల్పట్టు రోమము నార ♦ ప్రత్తి యు మొద
లగువానిచే నేసి ♦ నట్టివస్త్రంబులు
సృష్టిచిత్రములు వ్రా ♦ సినపటములు

గీ. నిలువుటద్దాలు ఫలము ల • నేకభక్ష్య
ములు వివిధవాద్యములు నోష • ధులు ను భరత
ఖండ మొసఁగుచు నుండె స • ఖండసరణి
నెల్లదేశములకుఁ గొల్ల • కొల్ల గాఁగ. 75

సీ. పంచభూతమ్ముల • వ్యాపారములు వాని
మేళనంబునఁ బుట్టు • మేటిశక్తు
లవి యొనరించు కా • ర్యములు లోకోపయో
గమునకు నవి దెచ్చు • క్రమము బుద్ధి
బలమున నరసి ల • క్షలకొలఁది వెచ్చించి
చూపరులకుఁ గడు • చోద్య మొప్ప
నత్యున్నతవిశాల • యంత్రశాలావళు
లమితంబులుగఁ గట్టి • యందులోన

గీ. మెఱుపుచే గాలిచేత నా • వురులచేత
నడుపు యంత్రసమూహంబు • గడలుకొల్పి
ధరణి యును దివి యు సంభ్రమంబుఁ • దమకుఁ గైవ
సము గ నొప్పిరి భరతవ • ర్షంపుఁ బ్రజలు. 76

వ. ఇట్లన్నిటం గడు పొగడ్త కెక్కి నాగరికత మిన్ను ముట్టుచున్న
భరతఖండంబునందు. 77

ఉ. రాజులు రాజులుం గడుఁ బ • రస్పరమైత్రి నెసంగ ధర్మవి
భ్రాజితులై ప్రజల్ శుభప • రంపరఁ దేలుచు సృష్టికర్తయై
రాజిలునాదిదేవునిఁ బ • రాత్పరుఁ బెక్కువిధాలఁ గొల్చుచ
వ్యాజపరోపకారసము • దంచితవర్తనల న్మెలంగుచున్ 78

ఉ. ఎచ్చటఁ గన్న దేవళము • లే యెటఁ జూచిన సత్త్రశాల లే
యెచ్చటఁ గన్నఁ బుణ్యనదు • లే యెటఁ జూచినఁ దీర్థసేవ లే
యెచ్చటఁ గన్న దానపరు • లే యెటు గన్న దయాసముద్రు లే
యెచ్చటఁ గన్న భక్తవరు • లే కనుపట్టుచు రాధకాస్థలిన్. 79

సీ. ఒకప్రాణికొఱ కాత్మ • సుకుమారదేహంబుఁ
గోసి యొసఁగినకృ • పాసముద్రు
లవనిఁ బరోపకా • రార్థంబు వెన్నెముకఁ
దీసి యిచ్చిన ధైర్య • ధీసమగ్రు
లాడినమాటకై • యాలుబిడ్డల రాజ్య
సంపదఁ బాసిన • సత్యనిధులు
జనకునానతిఁ గొన • సాగింప నడవుల
నిడుమలపాలైన • యిద్ధకీర్తుల్

గీ. లర్థరాత్రమునందు హా • రనుచు వాన
గురియుచుండంగఁ దనయిల్లు • కూలఁ గొట్టి
యర్థియింటికిఁ గలప సా • యంబు సేసి
యసముఁ గొనిన మహోదారు • లెసఁగి రందు. 80

గీ. అట్టు లుచ్చత వెలసిన • నార్యభూమి
శతశతాబ్దంబు లక్షీణ • సంపదలకు
నునికియై యుండి ద్వాపర • యుగమునందు
హైన్యముం జెందె దైవప్రకోప • హతినిఁ జేసి. 81

గీ. శకునిదుర్బోధలకుఁ జిక్కి • సాధులైన
పెద్దలను ధిక్కరించి దు • ర్వృత్తిఁ బూని

యన్నదమ్ములతోఁ బోరె ♦ నకటయాసు
యోధనుఁడు దాన వచ్చె దు ♦ ర్యోగ మటకు. 82

ఉ. క్షత్త్రియవీరు లెల్లఁ జని ♦ చచ్చిరి దుర్భర మైనయాకురు
క్షేత్త్రమునందుఁ బోరి విధి ♦ సేతకు నే మన వచ్చుఁ బ్రాణ మే
మాత్త్రము లక్ష్యపెట్ట కభి ♦ మన్యుఁడు సచ్చెను సూత జాహ్నవీ
పుత్త్రులు మ్రంది రస్త్రగురు ♦ వుంబడె నీల్గిరి పాండవేయులున్. 83

చ. వల దని తాత సెప్పె నిది ♦ పాడికి దూర మటంచు ద్రోణుఁడుం
బలికెను దండ్రి కూడ దనె ♦ బావ యసంధి యె లెస్స యంచు బు
ద్ధులు తగఁ జెప్పెఁ దల్లి యిది ♦ దోసమురా యనె నిట్టిపల్కు ల
త్తులువ నిరాకరించి కట ♦ దుష్టుఁ డరిష్టముఁ దెచ్చె నుర్వికిన్. 84

ఉ. కోరిన యూళ్ళు లైదు నివి ♦ గో కొని పొం డని యొక్క మాటగా
వారికిఁ జెప్పి యున్న యెడఁ ♦ బాండవు లాజికి వత్తురే సభా
స్తారులు ధారుణీశులు ఫ ♦ సం దని మెచ్చుచు మళ్ళి యూళ్ళకుం
బో రె సుయోధనుం గొలిచి ♦ భూప్రజ లందఱు నున్ సుఖింపరే.

చ. మఱఁదినిఁ దన్ను నవ్వె యవ ♦ మానము ద్రోవదిసేసెనంచుఁ దా
విరసఁపుజూద మాడి తగు ♦ పెద్దలు రోయ సభం గులాంగనాం
బరములు విప్పి క్రూరుఁ డణు ♦ మాత్రము జంకక చేసినట్టి య
ల్లరిపను లూర కేగు నె కు ♦ లంబు నుఁ దన్నును రూపుమాపదే.

ఉ. చచ్చెడివాఁడు తా నొకఁడు ♦ చావక యుగ్రరణంబునందు వి
వ్వచ్చుని గాండివంబునకు ♦ భానుసుతోగ్రశరాళి కగ్గి నా
వచ్చెడి ద్రోణునల్లులకుఁ ♦ బావనిపెన్గద కాపగాసుతో
ద్యచ్చటులాస్త్రసంతతికి ♦ నాహుతిఁ జేసె సమస్తరాజులన్. 87

చ. వడముడిచేత వ్రేటు తిని ♦ పర్విడువేళఁ గిరీటిగాండివం
బడరెడువేళ భీష్ముఁడు ను ♦ నస్త్రగురుండు నుఁ గర్ణశల్యులుం
బుడమినిఁ బడ్డవేళ నిఁకఁ ♦ బోరఁగలే మని సేన లస్త్రముల్
విడిచినవేళ నైనఁ దెలి ♦ వింగనఁ డాకురురాజు మూర్ఖుఁడై.

ఉ. ఆహవదోహళుండు సక ♦ లాస్త్రవిదుండు గురుండు సూచి కా
వ్యూహముఖంబున న్నిలిచి ♦ యున్నెడఁ బాండవడింభకుండు సం
దేహము లేక చొచ్చి తన ♦ తీవ్రశరంబులఁ జేసినట్టి య
వ్యాహతసాహసంబుఁ గొని ♦ యాడ రె భూప్రజ లెల్ల నేటికిన్.

చ. అని మొనఁ బిట్టు తాఁకి హృద ♦ యంబవియం దనుఁ గొట్టినట్టి ము
న్మనుమనిసాహసంబునకు ♦ మాయురె మాయురె యంచుఁ దాళకే
తనుఁ డెద మెచ్చఁ గా వినిన ♦ తండ్రిల కాసుకుమారుచావు కం
టెను బెఱచావు నుం గలుగు ♦ నే మఱి తల్లులచింత దీరు నే. 90

ఉ. చిన్నటనాటనుండి తనుఁ ♦ బెంచినభీష్మునికంటె నస్త్రసం
పన్నునిఁ జేసినట్టి గురు ♦ వర్యునికంటెను గన్నతండ్రికం
టె న్నలినాప్తుకంటె శకు ♦ నిం బెద చేసి తదీయబోధచే
నన్నివిధాలఁ దెచ్చె భర ♦ తావనికిం గురురాజు దుర్దశన్. 91

సీ. సేనలఁ మోహరిం ♦ చెడునేర్పు గలిగిన
సేనాధిపతులు న ♦ శించిరపుడు
హయలక్షణంబు లా ♦ ద్యంతంబు లెఱిఁగిన
సారథు లెల్లను ♦ సమసి రపుడు
గొప్ప యేన్గుల నూలు ♦ కొల్పి పోరించెడు
మావటీ లెల్లరు ♦ మడసి రప్పు

డోఁకొండె మార్కొని ♦ పెక్కుసేనలఁ బోరు
నస్త్రవిద్యానిధు ♦ లడఁగి రపుడు

గీ. ధర్మ మెచ్చటఁ జెడక యు ♦ ద్ధంబు సలుపు
రాజరాజాధిరాజులు ♦ మ్రగ్గి రపుడు
శ్రీలతోఁ దులఁ దూఁగుచుఁ ♦ జెలఁగు చున్న
భరతఖండంబు దుర్దశ ♦ పాలు సేసె. 92

సీ. భూపతు లేగినఁ ♦ బోషకభృతి లేమి
బ్రాహ్మణవర్ణంబు ♦ బ్రతుకు టెట్లు
బ్రాహ్మణుల్ సెడిన వి ♦ ద్వత్సహాయము లేమి
వృత్తులు మహిని వ ♦ ర్ధిల్లు టెట్లు
వృత్తులు చెడి పోవ ♦ బేరము లడుగంటి
యూరుజుల్ సేమంబు ♦ నొందు టెట్టు
లూరుజుల్ దిక్కఱి ♦ యుండ విత్తము లేమి
నవరవర్ణము సౌఖ్య ♦ మందు టెట్టు

గీ. లవరవర్ణంబు సెడిన స ♦ స్యంబు లెల్ల
నలవడుట యెట్లు సస్యముల్ ♦ కలుగ కున్నఁ
బ్రజకు జీవన మెట్లు ♦ జీవనము లేమి
దేశ మె ట్లుండు యోజించి ♦ తెలియవలయు. 93

ఉ. చోరులు రాజు లైరి మరి ♦ జూదరు లెల్లను మంత్రు లైరి వా
క్చోరులు జోదు లై రపరి ♦ శుద్ధమధువ్రతమత్తచిత్తు లా
చారము సెప్పువా రయిరి ♦ జారులు దేశికు లైరి కట్ట! యీ
భారతభూమి యిట్టిదుర ♦ వస్థలపా లయి చెందె దైన్యమున్. 94

ఉ. ఇట్టి యవస్థ వచ్చినపు ♦ డెక్కడివర్ణము లేటియాశ్రమా
లెట్టిప్రజైకమత్య మిఁక ♦ నెచ్చటికర్మము లేటిధర్మ మిం
కెట్టిసుఖోపజీవన మిఁ ♦ కెక్కడివిద్య లిఁ కేటివృత్తు లిం
కెట్టినృపాలపాలనము ♦ నెక్కడిరాజ్యము భారతావనిన్. 95

చ. సకలమహీశు లాపగిదిఁ ♦ జచ్చిన నుర్వర కేమిద క్కరా
జకత ప్రసన్న మయ్యె దివ ♦ సంబులు చన్నకొలందిఁ దస్కర
ప్రకరము వీళ్ళదోఁచుకొనెఁ ♦ బ్రాణభయంబున వృత్తు లెల్లమా
ని కడు వినీతిమైఁ బ్రజ వ ♦ నీస్థలులందు వసించె నత్తఱిన్. 96

చ. తలుపులు లేమిఁ గుక్కలు స్వ ♦ తంత్రముగా నిలు సొచ్చురీతి రా
జులు నశియింపఁ గా నె తఱిఁ ♦ జూచివిదేశజు లొక్క రొక్క రీ
యిల కరుదెంచి దోఁచికొని ♦ రిచ్చకు వచ్చినయట్లు వేలు ల
క్షలు మఱి కోట్లు సేయఁ గల ♦ కాంచనరత్నచిరత్నవస్తువుల్. 97

ఉ. డచ్చులు పోర్చుగీజులు నె ♦ డాపెడఁ జొచ్చిరి చొచ్చి యిచ్చకున్
వచ్చినయట్లు గ్రంథము ల ♦ పారము గాఁ గొని యేగి రేమనన్
వచ్చును భారతీయులయ ♦ వస్థ దినంబులు చాల కున్నఁ బై
పచ్చడము న్హరించె నఁట ♦ పక్షులు నవ్విధ మయ్యె నద్ది యున్.

వ. ఇట్లన్నిటం జెడి భరతఖండంబు తొంటిసిరులం బాసి యత్యధమదశకుం దిగిన హతశేషులు ను నతిదుర్బలులు ను నగు రాజకుమారులు దానికిన్ భరియింప సత్తువ లేక దుర్దశలపా లైరి. దాన నార్యధర్మంబులు సెడియె. వర్ణంబులు సంకీర్ణంబు లయ్యె. వృత్తులు నశియించె ప్రజల కీతిబాధలు మెం డయ్యె. జీవితంబు దుర్లభం బయ్యె. ప్రాణార్థంబులకు సేమంబు లే కునికిఁ బ్రజ భయం బంది

స్వేచ్ఛాసంచారంబు డిగి తమగృహంబులం దడఁగి కాలంబు పుచ్చ
బలం బున్నవాఁ డెట్టి డయ్యు బలహీనుని నొంప సాగె. ఉత్తమవ
ర్గం బడు గంటి హీనజాతికి నెళ వైసంగె. నిప్పగిది క్రమక్రమంబునఁ
జెడు చున్న దేశంబుఁ గాంచి వగచి వృద్ధమహర్షి జనంబు దేశారి
ష్టంబుం దొలంగింప నుంకించి బాలురు ననద లగు రాచకొడుకు
లం జేరి యతికరుణంబు గా వారిసేమంబు లరసి వారికి హితోపదే
శంబు సేసి తమ కున్న విద్యాబలంబున మఱలఁ బ్రజలం దమవశం
బు సేసికొని వేదంబులు ముఖస్థంబులు గావించి జనుల నడవడికిఁ
గా స్మృతులు నిర్మించి రాజ్యంబులు స్థాపించి న్యాయస్థానంబు
లేర్పఱచి వ్యవహారకాండంబులు సాగించి భరతప్రపంచంబునుఁ
గొంతవట్టు కలంకఁ దేర్చిరి. అయ్యెడ విద్యకలిమి బ్రాహ్మణవర్గం
బును ననుగ్రహించి వారిశరణంబు సొచ్చి భూపతు లెల్లవారిం బ్ర
ధానులు గా నాచార్యులు గాఁ బరిగ్రహించి తత్సాహాయ్యంబున
భూపరిపాలనంబుఁ గావింపఁ దొడఁగిరి. కావునఁ బాఱువారితో
డ్పాటు రాచవారి కనివార్యం బయ్యె. బ్రాహ్మణు లిప్పగిదిఁ బ్ర
పంచవ్యవహారభారంబునఁ దగిలి కొందఱు తమ యాశ్రమధర్మంబు
లు నడపలేనివా రైరి. కొంద ఱవి నడుపఁ గఁ గంకణంబుఁ గట్టు
కొనిరి. ఇట్లు తద్వర్ణం బిరుతెగ లయ్యె. నీరెండుతెగలం దొకరు
లౌకికవ్యవహారంబులందు ను రెండవవారు మతాచరణంబులందు
నుఁ బ్రముఖు లై మంత్రులు నుఁ దీర్థులు నైరి. ఇవ్విధంబున రా
జులకడ నతిగౌరవం బందుచు నతిప్రబలు లై వర్తిల్లు చున్న బ్రా
హ్మణులయెడ నితరవర్ణంబుల కసూయ యంకురితం బయ్యె. రా
జులతో రాజులు పోరాటములు మానిరి. గాని ప్రజలలో జాతివై

షమ్యంబులు పొడమి వారిలో వా రొకళ్ళొకళ్ళ [illegible] యంబులకు
దొరకొనిరి. ఎంతఁ జేసినను నితరవర్ణంబులవారు వి[illegible]లం గెలువఁ
జాల రైరి. భూపాలురు బ్రాహ్మణు లన్న భయం[illegible] సాగిరి.
బ్రాహ్మణులు తమకుఁ గలిగిన యున్నతపదములను వంశపరంపర
గ ననుభవించుచు గర్వించి క్రిందిజాతులపై నెక్కుడాధిపత్యము
సాగించి వేదబాహ్యంబు లగు పురాణగాథలు వెలయించి ప్రజలం
గర్మపరంపరయందు ముంచి మూఢాచారంబులు నించి యుద్రేకిం
చి రట్టియెడ. 99

గీ. జగతి శుద్ధోదనుండు నా ♦ మగధదేశ
పతి మహామాయ నా నొప్పు ♦ పరమసాధ్వి
వలన సిద్ధార్థుఁ డనుపుత్రుఁ ♦ బడసెఁ గపిల
వస్తు వన నొప్పు పురమున ♦ వరలె నతఁడు. 100

శా. ఆసిద్ధార్థుఁడు పిన్ననాఁ డె బహువి ♦ ద్యావంతుఁ డై యింద్రియ
వ్యాసంగంబునుఁ దల్లిదండ్రులను భా ♦ ర్యాపుత్త్రులం దాసదా
సీసంఘంబును వీడి యాయతతప ♦ శ్శ్రీ నొప్పె నక్షయ్యమో
క్షాసక్తిం బొలుపారు నిశ్చలమనో ♦ వ్యాపారనిష్ణుఁ డై. 101

చ. ధరణి నహింసకన్న నిఁక ♦ ధర్మమునర్ల మఱి భూతకోటికిం
గరుణ యొసంగు సాయమున ♦ కన్ననుఁ బుణ్యము నందఱన్సహో
దరసమదృష్టిఁ జేఁ గనువి ♦ ధంబునకన్నను నీతి యుం బరా
త్పరు నెరనమ్మికంటెను మ ♦ తంబు ను లే దని తోఁచె దన్మతిన్.

ఉ. తోఁచినతోడ నే జనుల ♦ తోఁ దనభావము నచ్చటచ్చటన్
సూచన సేసెఁ జేసిన వి ♦ శుద్ధమనస్కుల కెల్ల దన్మతం

బాచరణీయ మంచును య ♦ థార్థమటంచునుఁ బోఁచెఁ బోఁచినన్
ధీచతురుం డతండు తన ♦ దివ్యమతంబును సాఁటె నంతటన్. 10

గీ. అమ్మహాత్ముండు బోధించి ♦ నట్టి బౌద్ధ
మతము కోసలమగధాధి ♦ పతులచేత
మొదట నవలంబితం బయి ♦ పిదపఁ జీన
వఱకు వ్యాపించెఁ గొన్ని య ♦ బ్దములలోన. 104

గీ. ఇత్తెరంగున నిఖిలవిం ♦ ధ్యోత్తరప్ర
పంచమునఁ జీనవఱకు వ్యా ♦ ప్తమయినట్టి
బౌద్ధమత మొక్కకొంత నా ♦ బ్రాహ్మణాధి
పత్యము నడంపఁ దొడఁగె న ♦ ప్పట్టునందు. 105

ఉ. ఇండియ యందు నుండుసిరి ♦ యెచ్చట లే దని గ్రీసురా జల
గ్జాండరు దండిసేనఁ గొని ♦ చయ్యన శీతనగంబు దాఁటి రా
నుండిన గండుమీఱి పురు ♦ షోత్తమనామనృపాలుఁ డాతనిన్
భండనమం దెదుర్కొనుచు ♦ వానిమహోద్ధతికిం గలంగుచున్.

ఉ. దండిమగండు వీనిని వృ ♦ థా చెనకం దగ దంచు లో నల
గ్జాండరు మెచ్చి యాతనికి ♦ గౌరవము న్నెలకొల్పి వేగ వే
దండశతాంగఘోటకప ♦ దాతియుతం బగు సైన్య మెల్ల ను
ద్దండగతి న్మరల్చి మగ ♦ ధప్రభు మార్కొన నుద్యమింపుచున్.

చ. అలజడిఁ దద్బలంబులపు ♦ డాజికి నూల్కొన కిళ్ళకేగఁ గా
సెల విడు మన్న గ్రీసుదొర ♦ చేయున దేమి యు లేక కొంతఁజిం
తిలి యట నెక్కనిం బ్రితిని ♦ ధిన్ సెలుక స్సనువాని నుంచి తా
వెలువడి యింటి కేగెఁ దల ♦ పెట్టినకార్యము మాని యత్తఱిన్.

ఉ. నందులు పాటలీపురము ♦ నం బలు పెక్కి సపత్నిసూను మౌ
ర్యుం దమ మంత్రి చెప్పిన హి ♦ తోక్తులు చేకొని వెళ్ళఁగొట్టి యి
బ్బందులువెట్ట నాతఁ డొక ♦ బ్రాహ్మణునిన్ శరణంబు వేఁడి తాఁ
జెందినదైన్యము న్వినికి ♦ సేసిన నాతఁడు నుం గృపార్ద్రుఁ డై. 109

ఉ. శక్యముఁ గానితంత్రములు ♦ సయ్యనఁ బన్ని యమాత్యవర్యు ని
ర్వ్యక్యునిఁ జేసి గెల్చి రణ ♦ పారగులై తగు గ్రీసువారితో
నైక్యముఁ జెంది నందకుల ♦ మంతయు నున్నఁగఁ జేసి యిచ్చెఁ జా
ణక్యుఁడు చంద్రగుప్తున క ♦ నంతదయ న్మగధాధిపత్యమున్. 110

వ. ఇత్తెఱంగునఁ జంద్రగుప్తమౌర్యుండు మహాపద్మాదినందులఁ జక్కడఁచి చాణక్యసాహాయ్యంబున మగధసింహాసనం బధిష్ఠించి తనరాజ్యంబునుఁ దన్నుం జెనకవచ్చిన గ్రీసురాజప్రతినిధి యగు సెల్యూకసనునతని నోడించి యతనిపుత్త్రిం బెండ్లి యాడి యార్యమతం బవలంబించి యిరువదినాలు గేండ్లు రాజ్యంబుం బరిపాలించెఁ బిదప నతనికుమారుఁడు బిందుసారుండు తండ్రికంటెను రాజ్యంబు నెక్కుడు పెంచి యిరువదెనిమి దేండ్లు నిష్కంటకంబుగ రాజ్యం బేలె నతనికుమారుం డశోకుం డసదృశపరాక్రముం డై సౌరాష్ట్రకళింగాంధ్రభూనాథులఁ దన కరిగాపులం జేసికొని బహుధర్మనిరతుండై రాజ్యం బేలె. కళింగరాజులతో నతఁడు పోరునెడ యుద్ధంబున సమసినవీరభటులకళేబరంబులు గాంచి తనక్రౌర్యంబున కేవ పడి నాటినుండి యుద్ధంబులజోలి మాని భూతదయ ముఖ్యము గఁ జేరెచు బుద్ధమతంబునందు మిగులఁ బ్రీతిగలవాఁ డై తన్మతంబును రాజసమ్మతంబుం జేసి తన్మతగురువుల కతివిచిత్రంబు లగు విహారంబులు గల్పించె. తనకుమారుని మహేంద్రునిఁ దనకూఁతు సం

ఘమిత్రి యనుదాని సింహళంబునకనిచి తదధీశు బౌద్ధుం గావించె. మఱి యు ననేకమతాచార్యుల నంపి లాతివిలాతులందుఁ దన్మతంబుం బోధింపం జేసె. పశుమారణంబు మాన్పి సకలజనోపయోగ్యంబు గ ననేకవైద్యశాలలను దేవాగారంబులను ఘంటాపథంబులను దీర్ఘికలను నిర్మింపం జేసి రాజాధిరాజబిరుదంబుఁ గైకొని చిరకాలం బానృపాలుండు రాజ్యంబు పాలించె. అతనివంశంబువా రాఱుతరంబులు రాజ్యంబు సేసిరి. ఆఱవతరంబునఁ బుష్పమిత్రుం డను సేనానాయకుండు రాజుం జంపి తాను సింహాసన మధిష్ఠించె. అతఁడతిదుర్బలుం డగుటవలనఁ గళింగసౌరాష్ట్రాంధ్రనాయకులు స్వతంత్రులై తమతమరాజ్యంబుల నేల సాఁగిరి. ఆంధ్రనాయకు లప్పుడు మిగులఁ బ్రబలు లై వింధ్యపర్వతంబుదాఁకఁ దమరాజ్యంబుఁ బెంచిరి. పుష్పమిత్రునికాలంబున మగధరాజ్యంబు కొంత తఱిగె. పిదప గుప్తవంశంబువారు కుమారగుప్తస్కంధగుప్తులు మగధదేశం బేలిరి. స్కంధగుప్తునిసుతుండు హానవంశరా జగుతోరమా ననువానిచే జయింపఁబడి మగధరాజ్యం బాతనికిఁ గోల్పోయె. తోరమానునిపుత్త్రుండు మిహిరకులుఁడు. అతనిరాక్షసకృత్యంబు సెప్ప నలవి కాదు. ఎల్లప్పుడు యుద్ధమునం దపేక్ష గలవాఁ డగుచు రాజులతోఁ బోరాటములు సల్పి మిగుల జనక్షయంబుఁ గావించి చివరకు మాళవమహీపతి యగు యశోధర్మునిచే జయింపఁబడియె. ఈ యశోధర్ముం డె విక్రమార్కనామాంతరంబున నుజ్జయినీనగరంబు రాజధాని గా మాళవమగధాదిదేశంబు లేకచ్ఛత్రంబు గఁ బాలించిన మహారాజశేఖరుండు. కాళిదాసవరరుచివరాహమిత్రామరులీసార్వభౌముని యాస్థానంబున వన్నెకెక్కినవారు. విక్రమార్కుని

యనంతరంబున నతనివంశంబువారుగుప్తవంశపువారిచేజయింపఁబడిరి. గుప్తవంశపురాజులగుప్రభాకరుండునునతనిపుత్త్రుండగురాజ్యవర్ధనుండునువింధ్యోత్తరభాగంబునుసుప్రసిద్ధంబుగఁ బాలించిరి. రాజ్యవర్ధనునిసుతుండుశిలాదిత్యుండుతనరాజధానిం గన్యాకుబ్జంబున స్థాపించి హర్షవర్ధననామాంతరంబునధనేశ్వరసింహాసనారూఢుండై నలువదేండ్లురాజ్యంబుపాలించె. రత్నావళియనునాటకరాజంబునుసంస్కృతంబున నసదృశఫక్కిని నిర్మించిన శ్రీహర్షకవి యితఁ డే యని యందురు. కవిసార్వభౌము లగు బాణభట్టభవభూతు లీరాజచంద్రుని యాస్థానంబు నలంకరించినవారు. శిలాదిత్యుం డేబ దేండ్లు రాజ్యంబు పాలించి కీర్తిశేషుం డయ్యె. అతని యనంతరంబున లలితాదిత్యుం డను కాశ్మీరరాజు కన్యాకుబ్జనగరంబు సొచ్చి దానిసిరి యెల్ల హరించె. ఆలలితాదిత్యుం డె భవభూతిమహాకవినిఁ దనరాజ్యంబునకుఁ బట్టుకొని యేగె నని యుఁ జెప్పుట కలదు. ఇద్ది యిట్లుండ మహారాష్ట్రదేశాధీశ్వరుఁడు ను రాజపుత్త్రవంశజుఁడు నునగు పులికేసి యనుమహారాజు పశ్చిమదేశంబున వల్లభిరాజుల నోడించి యమితసంపదలచేఁ జెలువారుచున్న తద్రాజ్యంబును దన యధీనంబు సేసికొని వింధ్యోత్తరభాగంబునఁ గన్యాకుబ్జంబువఱకుఁ దనరాజ్యంబును బెంచి మిగులఁ బ్రసిద్ధికెక్కె. ఈమహీపతి చళుక్యవంశజుఁడు. ఇట్లె పెక్కండ్రు రాజపుత్త్రవంశజులు చెలరేగి యార్యావర్తంబు ను బ్రహ్మావర్తంబు ను నలమికొని యతిప్రబలులై యార్యమతంబు నవలంబించి బౌద్ధులయెడ వైషమ్యంబుఁ బూని స్వతంత్రరాజ్యంబులస్థాపించుకొని యేల సాగిరి. బ్రాహ్మణులును వారిపక్షంబు వహించి వారిచేగౌరవంబులందుచువర్తిల్లిరి. కుమారిల

భట్టుండు ను శంకరాచార్యుండు ను నప్పు డార్యమతంబును బోధించుచు నితరమతంబులను జక్కడంచిరి. అనేకశాఖోపశాఖలు గ విభాగింపఁబడి వేదనిషిద్ధంబు లగు దురాచారంబులచే నిండి యున్న యార్యమతంబును సంస్కరించి శ్రీశంకరాచార్యుం డద్వైతమతంబును బోధించి ప్రజ కైకమత్యంబు దొరకొల్పె. రాజపుత్ర మహీనాథు లెల్లరు నయ్యాచార్యునిమతం బంగీకరించిరి. బౌద్ధమతంబు ను నప్పటి కతిహీనదశకుం దిగి యుండినకతంబునఁ దన్మతావలంబకులు ను నీషద్భేదంబుచే వెలయుచు బౌద్ధమతమండలి యెల్లసదాచారంబులు గలిగి వెలయు చున్న శంకరుని యద్వైతమతంబును గౌరవపురస్సరంబు గ నంగీకరించిరి. కాన బౌద్ధులెల్లరు నద్వైతు లైరి. వారివిహారాగారంబులు దేవాగారంబులు గ మార్పఁబడి భారతరామాయణాదిపురాణకథానాయకుల విగ్రహంబులందు స్థాపింపఁబడియె. అచిరకాలంబున నె శంకరాచార్యుం డతిలోకుం డగుట యు నమ్మహనీయుఁడు బోధించినమతంబందలి సత్యం బె ఱుంగలేక జనులు సర్వేశ్వరారాధనంబు వీడి పురాణకథానాయకులఁ దదవతారంబులు గ నెంచి సగుణారాధనంబుఁ బూనిరి. ఆచారంబు లె ట్లున్నను నమ్మహనీయుని మేధాతిశయంబువలనను నయ్యాచార్యునిబోధనాసామర్థ్యంబువలనను దేశంబునందుఁ దొంటిమతవైషమ్యంబు లేక యైకమత్యంబు గడలుకొనియె. రాజపుత్రభూమీశు లవిచ్ఛిన్నంబు గ స్వతంత్రరాజ్యంబు లచ్చటచ్చట నిర్మించుకొని వర్ణాశ్రమధర్మంబులు కాపాడుకొనుచు నొండొరులయెడ స్నేహగౌరవంబులు గలిగి ప్రబలు లై వర్ధిల్లుచుండి రట్టియెడ.

ఉ. బర్బరు లేపుమీఱ హిమ ♦ వద్గిరిమార్గమునుండి యర్బుద
న్యర్బుదసంఖ్య గా దిగి ఘ ♦ నద్రవిణంబు హరింపఁ జొచ్చినం
దోర్బల మొప్ప వారిని నె ♦ దుర్కొని పోరిరి రాజు లెల్ల నా
కర్బురజాతి యు న్వెడక ♦ కయ్యము సేసె ననేకవర్షముల్. 112

మ. జయపాలుం డనురాజు తద్యవనుల ♦ న్సాధింప నుద్యుక్తుఁ డై
హయమాతంగ శతాంగ సంకలితసై ♦ న్యశ్రేణిఁ గొంచు న్హిమా
లయముం దాటిన మ్లేచ్ఛసేన లవలీలం ♦ దాఁకి పోరాడినం
బయిలో డెంజయపాలవాహిని భయమ్ముం ♦ జెందెఁ దద్ధాటికిన్. 113

చ. యవనబలంబు లంతట ర ♦ యంబున నజ్జయపాలుసేన వెం
దవిలి హిమాలయంబు వెస ♦ దాఁటి వితస్త నదిం దరించి హిం
దువులను గెల్చి తద్విపులఁ ♦ దూర్ణము గా హరియించి మేటివై
భవము దలిర్ప నందుఁ దమ ♦ పాలనము న్నెలకొల్పె నేపునన్.

ఉ. భారతరాజు లిట్లు గెలు ♦ వంబడి మ్లేచ్ఛుల కి మ్మొసంగుడున్
వారి కధీన మయ్యెఁ గురు ♦ పాటలఘూర్జరమాళవాంగగాం
ధారకరూశకోసలవి ♦ దర్భవిదేహకళింగవంగసౌ
వీరసురాష్ట్రమత్స్యముఖ ♦ వింధ్యనగోత్తరముఖ్యరాజ్యముల్. 115

చ. పిదపఁ గ్రమక్రమంబునను ♦ వింధ్యము దక్షిణభూమి యుం దురు
ష్కదళిత మై తదీయనృప ♦ శాసనయష్టికి లొంగె దానబ
ల్లిదు లగు చోళకేరళత్రి ♦ లింగముఖావనినాథులున్ భయా
స్పద మగు మ్లేచ్ఛరాజపరి ♦ పాలనకుం దల లొగ్గి రయ్యెడన్.

చ. పడమరఁ దూర్పుదిక్కునను ♦ వార్నిధివింధ్యముదక్కనందుఁ గ
న్నడ మది దక్షిణంబున ఘ ♦ నం బగు నెల్లలు గా నెసంగ నె

కుఁడుసిరి గల్గి సౌఖ్యముల ♦ కున్నెలవై తగునాంధ్రభూమి య
ప్పుడు వశమయ్యె రెడ్డినృప ♦ పుంగవవీరుల కాకొలంబునన్. 117

సీ. సమదవేదండదే ♦ హము డుస్సి పో నీటు
నాటువా రిలఁబాక ♦ నాటివారు
ఘోట్టాణమెక్కించం ♦ గున మేటికోటలు
దాఁటువా రిలబాక ♦ నాటివారు
మృత్యుదేవత నేని ♦ నెదిరించి విజయంబు
సాటువారిలఁబాక ♦ నాటివారు
మాకుఁ బౌరుష మెసం ♦ పద యని మీసాలు
దీటువా రిలఁబాక ♦ నాటివారు

గీ. ప్రబలరణమున మాయాకి ♦ రాతుత్రోడ
సాటివార య్యిలఁ బాక ♦ నాటివారు
వితతధర్మాచరణమునఁ ♦ గృతయుగంపు
నాటివా రయ్యిలఁ బాక ♦ నాటివారు. 118

క. ఆపావనవంశము సం
దీపింపఁ గఁ బొడమెఁ గామి ♦ నేడ్వాహ్వాయభూ
మీపతి తద్వంశ మభి
వ్యాపించెను కామినేని ♦ వంశంబనఁ గన్. 119

సీ. హరిహరాదు లె వచ్చి ♦ యాజిసేసినను వె
న్నీనివా రిలఁ గామి ♦ నేనివారు
సాహసౌదార్యాది ♦ సద్గుణంబుల నీడు
లేనివా రిలఁ గామి ♦ నేనివారు

తరుగనివిస్తార ♦ ధనసంపదఁ గుబేరుఁ
బోనివా రిలఁ గామి ♦ నేనివారు
శర ణన్న శత్రు పై ♦ శరములు చొన్పఁగా
లేనివా రిలఁ గామి ♦ నేనివారు

గీ. దేవతల కేనిఁ దమ్ము సా ♦ ధింపఁ దరము
కానివా రయ్యిలఁ గామి ♦ నేనివారు
ధనకనకవస్తువాహన ♦ తతిఁ గొఱంత
లేనివా రయ్యిలఁ గామి ♦ నేనివారు. 120

మ. లలితానాథపదాంబుజార్చనముహు ♦ ర్లంపాకహృద్బంభరుం
డలఘుప్రగ్రహసారనిర్మథితవి ♦ రారిప్రతాపుండు ని
ర్మలరాచుళ్ళపవిత్రగోత్రుఁడు మహా ♦ రాజన్యచంద్రుండు ని
స్తులచారిత్రుఁడు కామినేనివిభుఁ డ ♦ స్తోకప్రభావుం డిలన్. 121

చ. అతనికివంశదీపకుఁ డ ♦ హర్పతిశౌర్యుఁడు కాచరెడ్డిభూ
పతి యుదయించి సర్వనర ♦ పాలకలోకముఁ దన్నుఁ గొల్చినం
స్తుతు లొనరింప భూరిగుణ ♦ శోభితుఁడై పితృదత్తరాజ్యసం
భృతికి సమర్థమైన భుజ ♦ వీర్యమునం గడుఁ బొల్చె నెంతయున్.

చ. అలఘుఁ డతండు దోర్బలబ ♦ కాంతకుఁడై కడుఁజిన్ననాఁడె బె
బ్బులులను బట్టు సింగములఁ ♦ బోరను యూథపపఙ్క్తిఁ దెచ్చి శృం
ఖలములఁ గట్టు ఖడ్గమృగ ♦ కంఠములం దెగవేయుఁ దల్లిదం
డ్రులు మఱి సంగడీండ్రును జ♦నుల్ దను విస్మయమందిచూడఁగన్.

వ. మఱియు.

శా. ధీచాతుర్యము మీఱ శాత్రవులధా ♦ త్రిం జొచ్చుఁ దద్దుర్గముల్
దోచ న్వాహిను లడ్డమై యెదిరినం ♦ దోర్గర్వముం జూపు సం

కోచం బింత యు లేక యొక్కఁడె మహా ♦ ఘోరాజిలోఁ బోరు నా
కాచారెడ్డిపరాక్రమక్రమ మనం ♦ గా లోకసామాన్య మే. 125

గీ. ఇప్పగిదిఁ గాచరెడ్డిభూ ♦ మీశవహాళి
యెదురు లేని పరాక్రిమ ♦ మెసగ మెసఁగ
నవని నేలం గ సుల్తాన్మ ♦ హమ్మ దనెడు
హిందుపాదుష గోల్కొండ ♦ నేలు చుండె. 126

శా. ఆసుల్తా నొకనాఁడు కాచవిభుధై ♦ ర్యస్థైర్యము ల్విన్నవాఁ
డై సేబాస ని మంత్రులం బిలచి య ♦ ల్లారే హుదా యెంతవాఁ
డో సూడుం డలకాచరెడ్డి మనకున్ ♦ యుద్ధంబులో నట్టివాఁ
డే సాయంబు గ నున్న మ మ్మెదురువా ♦ రెం దుండు రీధారుణిన్.

మ. ఇపుడే వ్రాయుఁడు శాశ్వతంపుఁగవులా ♦ క్కేమాట గోల్కొండ దే
శపుమధ్యంబున మెద్కుసీమకడఁ బా ♦ శెం బిత్తు వే వచ్చి యా
నృపు నేల్కొ మ్మనుఁ డంపుఁ డాతనికి సి ♦ ర్ఫించాంకరాజార్హనూ
త్నపవిత్రాలఘురత్నభూష లని యా ♦ జ్ఞాపించిన న్వారునున్.

ఉ. జో హుకు మంచుఁ గేలు తల ♦ సోఁకఁ గ జోహరు సేసి పాదుషా
హీహజరత్తుమాట కెదు ♦ రే యని క్రాలు తయారు సేసినం
దా హరుసించి దాని సుల ♦ తానుఁడు చేకొని వ్రాలు సేసి సు
స్నేహము పొంటెఁ గాచధర ♦ ణీపతిచంద్రున కంపె నంతటన్.

గీ. అట్లు సులతాను దయచేసి ♦ నట్టి కవులు
రాజబిరుదంబు నవరత్న ♦ రచితభూష
లల్లనల్లనఁ జేరెఁ గా ♦ చావనీశు
హస్తమును నాతఁ డవి శిర ♦ మందుఁ దాల్చె. 130

ఉ. బాపురె యంచు లేచి తమ ♦ వారికిఁ దచ్ఛుభవార్తఁ దెల్పి పృ
ధ్వీపతి పైన మై విజయ ♦ భేరులు దిక్కులు మ్రోయఁ గృష్ణవే
ణ్యాపగ దాఁటె వారణశ ♦ తాంగతురంగపదాతిసేన సే
నాపతులు ద్ధతి న్నడుప ♦ నవ్యరమాసుషమాసమున్నతిన్. 131

గీ. సపరివారంబు గాఁ గాచ ♦ నృపవరేణ్యుఁ
డిట్లు సైనంబు సాగించి ♦ యెట్టకేని
భాగ్యనగరంబునకు సమీ ♦ పమున నున్న
గాదుషా దయసేసిన ♦ వసుధఁ జేరె. 132

శా. కాంతారంబులు గొట్టి దుష్టమృగసం ♦ ఘాతంబు వేఁటాడి దు
ర్దాంతక్రూరనిశాటకర్త మగు చో ♦ రవ్రాతముం జంపి య
భ్రాంతాత్యున్నతవప్రసంకలితహ ♦ ర్మ్యశ్రేణితోఁ గాచభూ
కాంతుం డచ్చటఁ గట్టెఁ జిత్తమలరం ♦ గంబిక్కనూర్ పురిన్.

* మ. అది సుల్తాను ననుజ్ఞచేఁ దనకు రా ♦ జాస్థాన మై యొప్ప సం
పదలం జెన్నెసలారు స్వార్జితధరా ♦ భాగం బవిచ్ఛిన్నస
త్యదమక్షాంతిదయాగరిష్ఠుఁ డయి కా ♦ చాధీశచంద్రుండు వి
ప్రదివౌకోనివహార్చన ల్సలుపుచుం ♦ బాలించె ధర్మాత్ముఁడై. 134

చ. చిరతరకీర్తి యాతనికి ♦ సింహబలాఢ్యుఁడు భోగిరెడ్డిభూ
వరుఁ డుదయించి రాజ్యపరి ♦ పాలనభారము దావహించి సం
గరసమవర్తి నా బిరుదు ♦ గ్రాలఁగ ధర్మము పాదుకొల్పి ము
వ్వుర సుతులం గనె న్విశద ♦ భూరిబలాఢ్యుల సచ్చరిత్రులన్. 135

గీ. కాచరెడ్డి యనం గ సం ♦ గ్రామహరుఁడు
మల్లరెడ్డి యనం గఁ గా ♦ మనిభమూర్తి

---

* హిజరీ 995 సం॥ లో కాచారెడ్డి బిక్కనూరు అనే గ్రామంబును స్థాపించెను.

591
1586

బొమ్మిరెడ్డి యనంగ నం ♦ బుధిగభీరుఁ
డామపురు రాచకొండుకు ల ♦ త్యలఘు లనని. 136

ఉ. అందునఁ గాచరెడ్డినను ♦ ధాధిపుఁ డూర్జితశక్తిరాజ్యముం
బొందుగ నేలె నాతనికిఁ ♦ బుత్త్రకుఁ డెల్లనృపాలమౌళి సం
క్రందనతుల్యవైభవుఁ డ ♦ రాతుల కాస్పద మీక ధారుణీ
చందనగంధి నేలె సర ♦ సప్రభు వంచు జను ల్నుతింపఁ గన్. 137

ఉ. అన్నరపాలమౌళి యహి ♦ తాంతకుఁ గన్నధరేంద్రు శౌర్యసం
పన్నునిఁ గాచభూవిభునిఁ ♦ బర్వతరాజసమానధైర్య వి
ద్యున్నతిపాత్రుఁ బర్వతన్నృ ♦ పాలుని మువ్వురఁ గాంచె నందున
భ్యున్నతిఁగాంచి కాచవిభుఁ ♦ డుర్వీభరంబు వహించె ధీరుఁడై.

మ. అనఘుండాతఁడు తిప్పమాంబ యను జా ♦ యం గూడి కాచాపురం
బును దిప్పాపుర మన్ పురంబులను నం ♦ భోరాసితుల్యంబులై
చనున ట్లందుఁ దటాకయుగ్మమును సం ♦ స్థాపించి వంశంబు పా
వనముం జేయు కుమారులం బడసె శ ♦ శ్వత్కీర్తు లన్నల్వురన్.

ఉ. జంగమరెడ్డి బాహుబల ♦ శౌర్యధురీణుఁడు కామిరెడ్డి మా
తంగబలాఢ్యుఁ డెల్లవసు ♦ ధావరచంద్రుఁడు చాపశాస్త్ర స
ర్వాంగరహస్యవేది చతు ♦ రాననతుల్యుఁడు సర్వశాస్త్ర పా
రంగతుఁ డెన్న మల్లనృప ♦ రత్నము వారిటు లొప్పి యేపునన్.

మ. తమపేర న్వెలయించి రొక్కరొక ర ♦ ర్థంబెంతయో ధారవో
సి మహాగ్రామములుం దటాకములు న ♦ న్నీశాన్నసత్త్రంబు ల
వ్వి మహి న్నేఁడు ను వారి ♦ ప్రాభవము గాంభీర్యంబుచిత్తార్ద్రభా
వము నిప్పాటివి యంచు సాటుటకు భా ♦ వ్యంబైనదృష్టాంతముల్.

క్షామంబు లేదు జం ♦ గమపల్లి కేనాఁడు
నీనాటికొసఁగుఁ బ ♦ దేను వేలు
మహిమనొప్పెసఁగుఁ గా ♦ మారెడ్డిపే టనఁ
బదుమూఁడువేలకా ♦ ప్యంబు లొసఁగు
సారవంత మగు నె ♦ ల్లారెడ్డిపేట ప
దేనువేలకుఁ గౌర ♦ యియ్య దెపుడు
లక్ష్యంబు లేదు మ ♦ ల్లారెడ్డిపేటకు
నిండు గా నొసఁగుఁ బ ♦ న్నెండు వేలు

గీ. నీపురము లెల్ల ♦ పదిమైళ్ల కెచ్చు లేక
దోమకొండకు నల్లంత ♦ దూరమునను
స్వీయనామాంకితమ్ము లౌ ♦ చెరువు లెనసి
కర మెసంగు సుభిక్షంబు ♦ కలిగి యిపుడు. 142

ఉ. ఈవిధి ధర్మకార్య నిర ♦ తైకమతిం జరియించు కాచధా
త్రీవరుపుత్త్రిలం దసమ ♦ ధీకుశలుం డగు కామిరెడ్డి పృ
థ్వీవలయంబు స్వీయభుజ ♦ పీఠమున న్వహియించి గోలకొం
డావనినాథుచేత వివి ♦ ధాయుతసత్కృతు లందె నిమ్మహిన్. 143

* మ. సదయుం డబ్దులషాకుతుబ్ష హిజరీ ♦ శాకాబ్దమం దేపునం
బదినూటేబదియేను వర్షమునఁ గా ♦ మారెడ్డికిం గౌరవా
స్పదచిహ్నంబులతోడ నూళ్ళొసఁగుచున్ ♦ సర్వాధికారంపుస
న్నదు నీరీతి నొసంగెఁ దన్నృపుని ప్ర ♦ జ్ఞాశక్తిఁ గీర్తించుచున్.

సీ. అతిభయంకర మైన ♦ యడవులనరికించి
పాటచ్చరుల నెల్లఁ ♦ బారఁద్రోలి

---

* హిజరీ 1055 లో కామారెడ్డిగారికి సంస్థానపు సన్నదివ్వఁబడెను.

6 1646

గ్రామము లగ్గించి ♦ ప్రజలకుఁ గృషికర్మ
ములు నేర్పి వారికి ♦ వలయువిత్త
మును సహాయము చేసి ♦ ఘనతటాకములుదీ
ర్ఘికలను వెలయించి ♦ సకలధాన్య
ములు పండునట్లు భూ ♦ ములు సేసి పన్నులు
తగ్గించి ప్రభున కా ♦ దాయవృద్ధి

గీ. సేసి ప్రభునకుఁ బ్రజకును ♦ సేమ మొసఁగ
రాజకార్యధురీణుఁ డై ♦ ప్రబలెఁ గామ
భూధవుఁడు కాన నతనికి ♦ భూమిశాశ్వ
తము గ దయ సేసి నాముసం ♦ తసముత్తోడ. 145

గీ. మన్నె వారీపరగణాల ♦ కున్నయాధి
పత్యమును జేరి రుసుము ల ♦ వశ్యము గను
పుత్రపౌత్రపరంపరా ♦ భోగము గొన
నొప్పు మాయాజ్ఞ యిది యమ ♦ లుంచవలయు. 146

మ. అని యీరీతి లిఖింపఁ జేసి సులతా ♦ నబ్దుల్ల సన్నద్దు ని
చ్చినఁ గామావనివల్లభుండది యుఁ దా ♦ శీర్షంబునందాల్చి ధా
త్రీనికాయంబు విధేయ మై కొలువ న ♦ ర్థింగీర్తిఁ గామించి యే
లెను సామ్రాజ్య మకంటకంబు గ య శో ♦ లీలాసముల్లాసి యై.

చ. అతనియనుంగుఁదమ్ముఁడు మ ♦ హాయతధీనిధి మల్లరెడ్డి సం
స్కృతమున నాంధ్రమందు నస ♦ దృక్కవితారచనాసమర్థుఁ డ
ప్రతిమసమస్తశాస్త్రగణ ♦ పారగుఁ డత్యలఘుండు సర్వస
న్నుతుఁ డకలంకమూర్తిసుగు ♦ ణుండును శాంతిసమగ్రుఁ డెంతయున్.

సీ. పఠియించె శ్రద్ధతో ♦ బహుశాస్త్రజాలంబు
చిత్త మెంతయు వికి ♦ సిల్లునటుల
గడియించె మిగుల శ్లా ♦ ఘాపాత్ర మై యొప్పు
నుభయభాషలలో న ♦ నురుమనీష
యెల్ల నేర్చెను కవి ♦ తల్లజు లరు దంద
మృదుమధుమధురస ♦ దీప్తిఁ గవిత
రచియించెఁ బద్మపు ♦ రాణాదికప్రబం
ధములు నిరంకుశ ♦ ధాటి మెఱయ

గీ. నహరహము గ్రంథపఠనంబు ♦ నహరహంబు
పండితులగోష్ఠి దేవవి ♦ ప్రప్రపూజ
లహరహము సేయు ఘనుఁడు స ♦ త్యవ్రతుండు
మల్లవిభుఁ డన్న లోకసా ♦ మాన్యనృపుఁడె. 149

మ. తనకున్ శ్రీరఘురామునందుఁ గల శ్ర ♦ ద్ధాభక్తుల న్వెల్లడిం
ప నతం డాతని కొక్కకోవెల సృజిం ♦ పంబూని తద్యత్నముం
గొనసాఁగింపఁ గ జైత్రయాత్రవలనం ♦ గోటానుకో ట్లర్థమా
ర్జనముం జేసి బలంబుతో మఱల స్వ ♦ గ్రామంబు రానున్నెడన్.

ఉ. వచ్చెడుత్రోవ దేవగిరి ♦ పర్వతరాజముచెంతఁ బ్రొద్దు వో
వచ్చిన నచ్చట న్విడిసి ♦ పాళెముల న్విడియించి తానునుం
బొచ్చెము లేని సౌఖ్యములఁ ♦ బొంపిరి వోవుచు విశ్రమించి త
త్సచ్చరితుం డొకింతఁ గనుఁ ♦ దమ్ములు మూయుచు నిద్రఁ జెందినన్.

సీ. తొలుకరిమబ్బుతోఁ ♦ దులఁ దూఁగు నెమ్మేని
చాయతోఁ దనముద్దు ♦ జాయతోడ

నానందకంద మై ♦ యలరారు ముఖవిలా
సంబుతో మందహా ♦ సంబుతోడ
భరతుని దెసఁ దాను ♦ నెరపిన మంచినే
స్తంబుతో నభయహ ♦ స్తంబుతోడ
గలువలు వెదఁజల్లు ♦ కరుణాకటాక్షవీ
క్షణముతో మంజుభా ♦ షణముతోడఁ

గీ. రాముఁ డాశ్రితసుజనని ♦ కామకాముఁ
డసమగుణధాముఁ డఖిలరా ♦ క్షసవిరాముఁ
డమ్మహామహునకు స్వప్న ♦ మందు నెదుట
నిలిచి యి ట్లనెఁ దియ్యని ♦ పలుకు లొలుక. 152

మ. తనయా ? మున్ను సురల్ సురారు లిడు బా ♦ ధల్తాళలే కబ్జలో
చనునింగూర్చి తపంబు సల్పి రిటు లీ ♦ శైలంబునం దాన న
య్యనఘుం డర్కకులంబునందు రఘురా ♦ మాంకంబునం బుట్టి సీ
తను బెండ్లాడి దశాస్యుఁ ద్రుంచె సురబృం♦దంబు ల్మదంబందఁగన్.

గీ. దేవతలు దీనిపై నుండి ♦ దేవదేవుఁ
గూరిచి తపంబు సల్పిన ♦ కారణమున
నీనగము దేవగిరి నాఁ గ ♦ నెసఁగె మఱియు
దీన నివసించు నాదేవ ♦ దేవు డిపుడు. 154

ఉ. ఇన్నగరాజ మెక్కి యొక ♦ యింతఁ గనుంగొన్న మిప్పు డందు నా
పన్నశరణ్యమూర్తి యొక ♦ పన్నగరాజఫణంబునీడ నీ
కన్నులకుం గనంబడును ♦ గావున నీతలపెట్టినట్టి యా
పన్నగశాయిదేవళము ♦ పన్నుగ నయ్యెడుఁ బన్ను మియ్యెడన్.

మ. అనుచుం బల్కిన రామువాక్యములు తా ♦ నాలించుచున్నంత నే
తనకుం దోచినదివ్యమూర్తి యుపు డం ♦ తర్ధానముం జెందినం
గనుల న్విచ్చుచు లేచి హర్షపులకాం ♦ కంబు ల్తనూభాగ మె
ల్లను గప్పం గడు విస్మయంపడుచు మ ♦ ల్లారెడ్డి యుల్లాసి యై.

చ. పలికిన పల్కులెల్ల రఘు ♦ వంశవిభూషణుపల్కు లింక నీ
కల కల గాదు రాముఁ డను ♦ కంప ననుం గృతకృత్యుఁ జేసె నా
తలఁచినకార్య మిప్పుడు గ ♦ దా కొనసాఁగు నటంచు నెమ్మదిం
దలఁచుచు నమ్మహీధరము ♦ తత్క్షణ మెక్కి పరీక్ష సేయుఁడున్.

ఉ. ఏకత మిట్లు మల్లవిభుఁ ♦ డేగి కనుంగొనె నందు నొక్కని
ర్మోకము దానిచెంత నొక ♦ భోగికులేశ్వరవాసయోగ్యవ
ల్మీకము దానియందుఁ దన ♦ మేను గగుర్పడ జానకీయుత
శ్రీకరరామవిగ్రహము ♦ చెప్పఁ దలంబె తదీయపుణ్యమున్. 158

చ. ఉరగబిలంబునం దిటు ర ♦ ఘూత్తమువిగ్రహ మున్నఁ జూచి య
చ్చెరు వడి మల్లభూవిభుఁడు ♦ శీర్షము తత్పదపద్మయుగ్మమం
దిరవు గ నుంచి మ్రొక్కి యిది ♦ యే నొనరించిన పున్నె మంచు స
త్వరము గ గుళ్లు గోపురవి ♦ తానము నాయెడఁ గట్టె నున్నతిన్.

వ. ఇప్పగిది మల్లారెడ్డిభూపకులతిలకుండు శ్రీరామునకచ్చట దేవాలయంబు నిర్మించి దాని కుత్తరభాగంబునఁ బార్వతీసనాథుం డగు శ్రీరాజరాజేశ్వరున కొక్కకోవెల వెలయించి యాహరిహరుల కనేకోత్సవంబులు నెరపె. మఱియుఁ దదుభయదేవాంకితంబులు గ శివధర్మోత్తరీయ, బ్రహ్మోత్తరఖండ, సూతసంహితా, పద్మపురాణ, వాసిష్ఠ, లైంగ్య, బాలభారత, కిరాతార్జునీయ, షట్చక్రవర్తిచరిత్రాద్యనేక

ప్రబంధంబు లొనర్చి యప్పుడ గోలకొండ నేలు చున్న కుతుబు
షాహీపాదుషావలన ననేకబిరుదంబు లందె. తనకుమారుని పేర
రామారెడ్డిపేట యనుగ్రామంబు నిర్మించి భూసురుల కందనేకవస
తు లేర్పరచె. ఇట్లుమల్లారెడ్డిధరాకాంతుం డప్రతిమం బగుకీర్తి యార్జిం
చె నిట్లు జగదేకవిఖ్యాతిచే నెసంగు చున్న కాచావనీంద్రపుత్రచ
తుష్టయంబునందు జంగమరెడ్డిభూపాలునకుఁ గాచారెడ్డి యను
కామారెడ్డిజనవరునకు సదాశివరెడ్డి లింగారెడ్డి యను నెల్లారెడ్డివసు
ధానాయకునకు విస్సారెడ్డి ముత్యంరెడ్డి చినకామారెడ్డి యను మ
ల్లారెడ్డివిశ్వంభరాధీశునకు రామారెడ్డి చంద్రారెడ్డి యెల్లారెడ్డి యు
నుఁ గలిగి సుప్రసిద్ధు లయిరి. అందు నెల్లారెడ్డిమహీంద్రనందనుం
డగు చినకామారెడ్డి రాజ్యభారంబు వహియించె. 160

మ. చినకామక్షితిపాలశేఖరుఁడు గాం ♦ చెంబోతధాత్రీంద్రుఁ గ
ర్ణనిభోదారగుణాఢ్యధీకలితుఁ గం ♦ ఠారెడ్డిభూనాథు స
జ్జను నెల్లాధిపు వీరిలో మరలఁ బో ♦ తారెడ్డిభూజాని గాం
చెను జోగావనికాంతుని న్మరియు ల ♦ క్ష్మీవంతు నెల్లప్రభున్. 161

గీ. అందు జోగాచలాభర్త ♦ యవనిఁ గాంచె
బోతభూనాథు జోగావ ♦ నీతలేంద్రు
వీరిలోఁ బోతభూనేత ♦ పృథ్వియేలి
కనియె రాజన్నచౌదరి ♦ యనుసుపుత్త్రు. 162

శా. ఆరాజన్నవసుంధరావరుఁడు ని ♦ త్యంబున్ భవానీశసే
వారాజద్ధృదయాంబుజాతుఁ డయి దే ♦ వబ్రహ్మసంతర్పణ
ప్రారంభంబులఁ బ్రొద్దు పుచ్చు చలమా ♦ యాబద్ధమైనట్టిసం
సారక్లేశములోఁ దవుల్కొనక మో ♦ క్షప్రాప్తిఁ గాంక్షించుచున్.

సీ. అరుణోదయమున ని ♦ ద్దుర లేవన్ని దినంబు
గంగలోఁ దొలిగ్రుంకు ♦ గననివేళ
భోగీశభూషణు ♦ పూజ సల్పనివార
మన్నదానము సేయ ♦ నట్టిదివస
మర్థిజనమ్ముల ♦ నాదరింపని ప్రొద్దు
పెద్దలసత్కథ ♦ ల్వినని నాఁడు
ప్రజలతాపత్రయ ♦ బాధ మాన్పనికాల
మాహరిఁ దలపెట్ట ♦ నట్టిసమయ

గీ. మెచ్చటను లేక యతిశాంత ♦ వృత్తిఁ దవిలి
జనకరాజర్షి చందాన ♦ ఘనతపోగ
రిష్ఠుఁ డై ధర్మ వెందును ♦ రిత్త వడని
యట్లు రాజన్నచౌదరి ♦ యవని నేలె. 164

సీ. కనకకుడ్యంబులు ♦ గ్రాల మహోన్నత
ప్రాసాదపఙ్క్తులు ♦ వరలఁ జేసి
సకలఫలావనీ ♦ జము లొప్ప సర్వర్తు
సౌఖ్యదంబుగ వన ♦ చయముఁ బెంచి
శతసహస్రములు గా ♦ జన్నము ల్సేయించి
దేవభూసురులను ♦ తృప్తిపఱచి
మేటిరామారెడ్డి ♦ పేట యాత్మస్థాన
ముగఁ జేసి దేవేంద్ర ♦ భోగ మొప్ప

గీ. సచటిహరిహరదేవాల ♦ యంబులందుఁ
బాంచరాత్రాగమాంచిత ♦ షట్క నెల్ల

యుత్సవంబులు నెరపుచు ♦ నుచితరీతి
రాజరాజన్నచాదరి ♦ ప్రబలె నపుడు. 165

ఉ. ఢిల్లినవాబు కేనిఁదన ♦ శ్రీవి యెసంగని యట్టు లాధరా
వల్లభుఁ డుత్తమం బయిన ♦ భాగ్యము బొంపిరివోవుచుండఁ గా,
నుల్లమునం దసూయఁగొని ♦ యొయ్యనఁగొందఱుగోలకొండకున్,
వెళ్ళి నవాబుసన్నిధినిఁ ♦ బ్రేలిరి లేనివి యున్న వన్నియున్. 166

సీ. ముత్యాలసరులతో ♦ మోసల్లు మొన్నఁగ
ట్టెను రాజరాజన ♦ యనుచుఁ గొంద
ఱపరంజియిష్టక ♦ లమరఁ గట్టించె గు
ళ్లను రాజరాజన్న ♦ యనుచుఁ గొంద
ఱరుదైన రత్నమ్ము ♦ లలవడఁ గోటఁ గ
ట్టెను రాజరాజన్న ♦ యనుచుఁ గొంద
ఱేరిన పచ్చల ♦ తోరణంబులను గ
ట్టెను రాజరాజన్న ♦ యనుచుఁ గొంద

గీ. ఱనుదినంబునుఁ జెవిచెంత ♦ జనులు చేరి
యనెడుమాటలు విని విని ♦ మనసునందు
మిక్కుటం బైన యీసు గ్ర ♦ మ్మిక్రొ నదప్పు
డతని సాధించువెర వెయ్య ♦ దనుచు నెంచి. 167

ఉ. ఆతని కున్న సంపదల ♦ కచ్చెరువం దిదకన్నవా బదె
ట్లీతని కింతలేసిసిరు ♦ లిప్పుడు వచ్చె నటంచు నాధరి
త్రీతలనాధునిం బొదివి ♦ తే వడి నానతి యియ్య సైన్యముల్
భూతల మంతటం దిరిగి ♦ భూవిభుఁ బట్టఁ గ నుద్యమించిరన్. 168

ఉ. ఎన్నివిధాలఁ బట్టుటకు ♦ నెంచినఁ జాదరి యోరసిల్లి తా
నున్న తెఱం గెఱుంగనియ ♦ కున్న నొకానొకనాఁడు దేవతా
సన్నిధి నిష్ఠ నున్నపుడు ♦ సైన్యము లాతనిఁ జుట్టుముట్టి య
న్నన్న యిఁ కెందుఁ బోనియకుఁ ♦ డంచొకపెట్టునఁదారసిల్లిరన్.

ఉ. సిందుసమాధి నున్న యవ ♦ సీతలనాధుని రెండువైపులం
దుండు విభూతి యుండలపు ♦ డుగ్రమృగేంద్రము లై యెదిర్చి యు
ద్దండత వచ్చు నత్తురక ♦ దండును దాకిన భీతిఁ జెంది యీ
గండము దాటు టె ట్లని వి ♦ కావిక లై యది పాఱె దిక్కులన్.

చ. అట్రిముట్రి యిట్లు పాఱె కొన ♦ కందఱు నొక్కెడఁ జేరి బాపురే,
మఱువుఁడు చాదరిం బొదవు ♦ మాటలు చావక తక్కెనార మిం
కరయఁ గఁ బ్రాణ మున్న బలు ♦ సా కయినం దినవచ్చు నంచు వే
దిరిగె బలంబు లెల్లఁ బోరిఁ ♦ దెల్పె నవాబున కెల్లసంగతుల్. 171

చ. అది విని యన్నవాబు వహ ♦ వా మనచాదరి యెంతగొప్పవాఁ
డదటున నాతనిం జెనకు ♦ టావిషసర్పముతోడఁ బోరుటల్
గద యిఁక మానుఁ డాపని సు ♦ ఖంబున నాతనితోడ నెయ్యముం
గొదకొన నుండవచ్చు మన ♦ కు న్మనవారికి సేమ మొప్పఁ గన్.

చ. అని యది యాదిగా మనము ♦ నందలిమచ్చర మెల్ల మాని రా
జననరపాలుతో నతఁడు ♦ సఖ్యము సేసి సుఖించె నంత రా
జన తనరాజ్యము న్మద మె ♦ సంగఁగ నేలుచు నొక్కనాఁడు స
జ్జనుఁ డతఁ డింతకుం దనకు ♦ సంతతి లేమికిఁ జింత సేయుచున్.

ఉ. విశ్వహితంబుపొంటె నల ♦ వేములవాడ వసించుచున్న రా
జేశ్వరు భక్తిఁ గొల్చి తద ♦ భీష్టముఁ దెల్ప నతండు నీ కిలన్

శాశ్వతకీర్తిఁ దేఁ దగిన ♦ శౌర్యధురీణుఁడు గల్గు వాని రా
జేశ్వరుఁ డంచుఁ బిల్చునది ♦ యింతియె కా దిఁక నేటనుండియున్

గీ. మహినిరాచుళ్ళగోత్రంబు ♦ మాని మీరు
పిలుచుకొనుఁ డింతనుండి రే ♦ పిళ్ళగోత్రు
లనుచు వచియించి రాజన్న ♦ కనులు తెరచు
నంతలోనఁ దిరోహితుఁ ♦ డయ్యె భవుఁడు. 175

గీ. అట్లు చాదరి రాజేశ్వ ♦ రాఖ్యసుతునిఁ
బడసి కొన్నాళ్ళ కతనినిఁ ♦ బట్టభద్రుఁ
జేసి సతితోడఁ జేరె సం ♦ సృతులు రోసి
భక్తజనరాశి యఘనాశి ♦ వారణాశి. 176

గీ. అరిగి శ్రీవిశ్వనాధపా ♦ దారవింద
ములను గొలుచుచు సత్త్రిశా ♦ లలను దీర్ఘి
కలను వెలయించి ధర్మమా ♦ ర్గమున నచటఁ
గాలమునుఁ బుచ్చె నకలుష ♦ కర్ముఁ డగుచు. 177

సీ. కొక్కొ-రో యని తొలి ♦ కోడి కూయఁగ లేచి
హరహరా యని గంగ ♦ యందు గ్రుంగు
రవి పూర్వగిరి జాజు ♦ రంగు చల్లక మున్న
విశ్వేశుశిరమున ♦ బిల్వముంచు
దీను లైవచ్చి య ♦ తిథులు వేడక మున్న
చవు లూర భక్ష్యభో ♦ జ్యములు వెట్టుఁ
జిత్తచాంచల్యంబు ♦ చేకూరకయ మున్న
భగవంతునికథాశ్రీ ♦ వణము సేయుఁ

గీ. గాల మంత యు మోక్షైక ♦ కాంక్ష నిట్లు
గడపి రాజన్న సతితోడఁ ♦ గాసియుం దె
గాలధర్మంబు నొందె నా ♦ కాలకంఠు
భక్తనామాంకములు నేఁడుఁ ♦ బరగు నచట. 178

శా. ఆరాజన్నవసుంధరావరసుతుం ♦ డత్యంతధీశాలి యా
శ్రీరాజేశ్వరరాయఁ డంతట ధరి ♦ త్రీభారముం బూని మ
త్తారిక్ష్మావిభుమూర్ధసంకలితపా ♦ దాంభోజుఁ డై దీనమం
దారుం డై చిరకీర్తిఁ గాంచె నిలవి ♦ ద్యాభోజుఁ డై పూజ్యుఁ డై.

గీ. అధికఫలవంతము లగుత్తే ♦ త్రాళ్ళిచేతఁ
జెలఁగు చెన్నూరు మొదలైన ♦ సీమలెల్ల
గుత్తఁ గొని గోలకొండరా ♦ జోత్తమునకు
మిగులహితుఁ డౌచు నతఁ డొప్పు ♦ మీఱ నంత. 180

* ఉ. బీరము లేక యున్నఁ బృథి ♦ వీతల మేటికి నేను వీని కె
ట్లోరిచి పన్ను గట్టుదు న ♦ హో పులి మేకకు లొచ్చెయంచుఁ జె
న్నూరువిభుండు ప న్నియక ♦ యూరక రాజనృపాలు నాజిలోఁ
బోరఁ గ నూల్కొ-నెం బాగరు ♦ పోతయిచివ్వకుఁగాలుద్రవ్వుచున్

చ. కొలఁది యెఱుంగ కిప్పగిదిఁ ♦ గుత్సితుఁ డాదొర పోతరించి సే
నలు వెసఁ బ్రోవు సేసి గవి ♦ నల్మొగసాళ్ళనుఁ గందకాలు త
ల్పులు బురుజు ల్పరాయిదొర ♦ పోటున కెక్కుడ జంకనట్టు కా
వలసినచోటు లింతటను ♦ భద్రము సేసి కృతప్రయత్నుఁ డై. 182

చ. బురుజులపైఁ బిరంగులను ♦ మోపి గడీలు తగిల్చి నీళులం
బరిఖలఁ బెట్టి బాకులు తు ♦ పాకులు విండ్లనుఁ గత్తు లీటెలున్

---

* హిజరీ 1202 సం॥ లో చెన్నూరుయుద్ధము జరిగినపిదప హిజరీ 1205 1796.
సం॥ లో దోమకొండ సంస్థానంబు స్థాపించెను.
1793

వరుసలు దీర్చి పేరొడిసె ♦ పగ్గముల న్నరి మందుగుండ్లు నుగ
సరిగ నమర్చి బల్లబురు ♦ జంగులు బారులు దీర్చి యంతటన్. 183

మ. వరవేదండములు న్హయోత్కర మన ♦ ద్వాహంబులుం బండ్లు సొ
త్వర మొప్పం జతనంబు సేసి తగుసం ♦ భారంబులుం గూర్చి సం
గరభేరీరవనిర్దళద్గగనభా ♦ గం బొప్ప రక్తాంబరో
త్కరరంగత్తత కేతనావళులుపా ♦ ర్కొంజేసె నత్యున్నతిన్. 184

గీ. సర్వ మి ట్లాయతము సేసి ♦ సమరమునకు
గాలుద్రువ్వుచుఁ జెన్నూరు ♦ పాలకుండు
బిక్కనూలున్రుపాలుని ♦ పేర నొక్క
కమ్మ వ్రాయించి గుంగుసు ♦ కట్టె నపుడు. 185

గీ. కమ్మఁ గైకొని వేగ జం ♦ ఘాలుఁ డొకఁడు
గజ్జియలకట్టె మ్రోగ శీ ♦ ఘ్రింబ వచ్చి
దాని రాజేశ్వరావనీ ♦ ధవున కొసఁగి
యరిగె నది గొని యాతఁ డ ♦ బ్బురము పడుచు. 186

గీ. మంత్రిల బిలచి చెన్నూరు ♦ మనుజవిభుఁడు
పంపె నట దీనిఁ జదువుఁ డ ♦ పాత్రిఁ డేమి
వ్రాసె నో యన్న నాజాబు ♦ వారు విప్పి
చదివి వినిపించి రిట్టు లా ♦ శ్చర్య మొప్ప. 187

ఉ. ఉన్నతరాజ్యముం బలస ♦ మూహము మీవలెమాకు నుండియుం
బన్నులు కట్టి మమ్ము బల ♦ వంతము పెట్టుట యేటిపాడి రా
జన్న య వెల్ల నింతవఱ ♦ కారసి సైచితి మిప్పు డన్నము
న్నన్నవిధంబు కాదు మఱి ♦ యు న్వినుఁ డున్న తెఱంగు సెప్పెదన్.

ఉ. నిన్నటిదాఁక నిన్నుఁ గరు ♦ ణించితిఁ బన్నులు కట్టి యింక ముం
దన్న నె చెల్ల వట్టిపరి ♦ యాచకము ల్మనచెంత ధైర్యసం
పన్నుఁడ వేని రమ్ము మన ♦ బాహుబలంబు తెలుంగవచ్చు లే
దన్న వృథాభిమానపడ ♦ కల్లన నింతట నూర కుండుమీ. 189

చ. అని వినిపింప భూపతి య ♦ హా యని నవ్వుచు గ్రుడ్డు వచ్చి పి
ల్లను వెరపించినట్టులు ప్ర ♦ లాపము లె ట్లొనరించెఁ గంటి రే
యని తనమంత్రులం గని ప్రి ♦ యంబున వారికి నానతిచ్చె ని
ట్లని సభనున్నయందఱును ♦ నచ్చెరు వందుచుఁ దన్ను మెచ్చఁగన్.

మ. మనసేన ల్జతనంబు సేసి తగుసం ♦ భారంబులం గూర్చి కో
టను నల్దిక్కులఁ గాపు సేసి వడి జెం ♦ డా లెల్ల నెత్తించి చ
య్యనఁ జెన్నూరును రేపె చేఁగొనఁగ సా ♦ ధ్యంబైనమార్గంబు యో
జన సేయుం డని యానతిచ్చి కొలువుం ♦ జాలించిన న్మంత్రులున్.

గీ. ప్రభువు సెప్పిన పగిది స ♦ ర్వము ను సిద్ధ
పఱచి చతురంగబలములు ♦ భండనమున
కాయితము సేసి యచటివృ ♦ త్తాంత మెల్ల
బాదుషా కెరిగించిరా ♦ పతియునంత. 192

గీ. తులువ చెన్నూరుదొర యింత ♦ తుచ్ఛ మైన
కార్య మొనరించె నే యని ♦ కనలి యపు డె
మండలాధీశు గార్యస ♦ మగ్రి సైదు
ఖాను రప్పించి తగురీతి గారవించి. 193

సీ. నవరత్నవిరచితా ♦ నర్ఘంబు లగు తురా
సర్పేంచు లనెడు భూ ♦ షణవితతి యు

బాహ్లీకారట్టబ ♦ ర్బరసింధుగాంధార
జాతసలక్షణ ♦ సైంధవములు
మహిసూరుకటకబ ♦ ర్మాదేశవనజన్య
మత్తమాతంగోత్త ♦ మవ్రజంబు
రజితకాంచనతంతు ♦ రచితనానావర్ణ
వర్ణనీయోత్తమ ♦ వస్త్రములు ను

గీ. నిగనిగని మేటి మగఱాగ ♦ నీ బెసంగు
చంద్రహాసంబు మండలే ♦ శ్వరున కొసఁగి
యతని బిక్కనిపోలు భూ ♦ పతికి సాయ
ముంపెను నవా బతండు ను ♦ నరుగుదెంచె. 194

ఉ. వచ్చిన యచ్చమూపతి క ♦ పారబహూకృతు లిచ్చి సేనకున్
హెచ్చగ బత్యము ల్గొలిచి ♦ యేడ్తెర రాజనభూవరేంద్రుఁ డిం
పచ్చుపడ న్నవాబు తన ♦ కప్పు డొసంగిన మంచి సాయము
న్మెచ్చుచు సైదుఖానుఁ గని ♦ మిక్కిలి నెయ్యముఁజూపియిట్లనెన్.

మ. ఇదె చెన్నూరువిభుండు వ్రాసినది మీ ♦ రేచూడుఁ డిందేమియు
న్నది నాత ప్పతఁ డూర కేయిటులు నిం ♦ దామగ్నుఁ గావించిన
న్నెదిరింపం దలకోలు బా గగు న తా ♦ నేమెంతవాఁ డైన నన్
బెదరింపం బని యేమి యంతలగు వే ♦ మేమన్నచో వానికిన్. 196

గీ. గోలకొండనవాబుచే ♦ గుత్త గొనిన
గ్రామముల కెట్లు మాకు రొ ♦ క్కంబు వచ్చు
నందఱి క్లైదిరించిన ♦ ముందు మేము
చేయునది యెద్ది మీర లే ♦ చెప్పవలయు. 197

మ. అనినన్ ఖానుఁడు లేచి రొల యిటు రో ♦ జామీరు వ్యోజింప నొ
క్కనిమేషంబునఁ బట్టి తేఁగలము త ♦ ద్గర్వాంధుని న్లెండు మీ
రని కాయత్తపడుండు సైన్యములు మా ♦ స్వాధీనముం జేసి మా
ఘనచాతుర్యము సూడుఁడీ యనుచుఁ బ ♦ ల్కన్మెచ్చిరాజన్నయున్.

సీ. గంగాచ్ఛవార్యవ ♦ గాహనం బొనరించి
ధాతశుభ్రాభవ ♦ స్త్రములు దాల్చి
శైలకన్యాస్వామి ♦ సత్పూజ లొనరించి
విప్రదత్తాక్షత ♦ ల్స్వీకరించి
మంత్రిసామంతక్ష ♦ మానాథులను గూడి
డంబుగానొడ్డోల ♦ గంబు దీర్చి
పోరఁ జాలినమంచి ♦ మొనగాండ్రఁ గడు నెంచి
వారికి సేనాధి ♦ పత్య మిచ్చి

గీ. సర్వసేనలకును గులాం ♦ సైదుఖానుఁ
బట్టముం గట్టి చెన్నూరు ♦ పట్టుటకును
మొనలు రాజేశ్వరవిభుండు ♦ మొగ్గరించి
మించి ప్రస్థానభేరి వే ♦ యించె నపుడు. 199

చ. సనికెలు పెద్దపారలు ను ♦ శాణములుం గునపాలు పెద్దని
చ్చెనలు ను సమ్మెటల్గొలుసు ♦ చేదలు గుద్దలు లిన్పగొడ్డళుల్
మునిపెనత్రాడులుం డగరు ♦ మోరలఘుట్టనయంత్రము ల్వేసం
గొని మొన కగ్రభాగమునఁ ♦ గొన్ని దళంబులు నిల్చె నేపునన్.

ఉ. దానికి వెన్క నిల్చెను ప ♦ దాతిచమూతతి యశ్వసేన య
ద్దానికి వెన్క నిల్చెను మ ♦ దావళము ల్ముసలాళితోడ న

ద్దానికి వెన్క నిల్చెను శ ♦ తఘ్నులు మోపినబండ్లగుంపు నీ
సేనకు రెండువైపులను ♦ జేకొనినిల్చెలయాగ్ని గుప్పుచున్.

వ. అంత.

సీ. వందిమాగధులకై ♦ వారము ల్మీను ముట్టఁ
గయిఁగత్తిబూని గ ♦ ద్దియను డిగ్గి
భూసురాశీర్వాద ♦ ములు దిక్కుల లదుంగఁ
గలభయానమున మో ♦ సళులు గడిచి
వాహినీశులు కర ♦ వాలము ల్సవరింప
మొనలది క్కొక్కింత ♦ మొగము సేసి
చలిమలపట్టికా ♦ ళులు మదిఁ దలపెట్టి
మదహస్తి మ్రొక్క నం ♦ బారి యెక్కి

గీ. సేన లెల్ల గులాంసైదు ♦ ఖాను నడప
సచివులు నుఁ జారులు ను నుండ ♦ సంజ్ఞఁ జేసి
బిక్కనూలుధరాధీశుఁ ♦ డక్కజము గ
దాడి వెడలెను చెన్నూరు ♦ ధవునిమీఁద. 203

గీ. వెడలి చెన్నూరు చేరి త ♦ ద్విభునిసేన
తోడఁ బోరాడి పోరాడి ♦ తుట్టతుదకు
శత్రుసైన్యంబు నుగ్గునూ ♦ చంబు సేసి
ముట్టడించెను తద్దుర్గ ♦ మును కడంక. 204

సీ. సీలలు త్రిప్పి ని ♦ శ్రేణిక ల్హాత్తించి
వప్రకుడ్యంబులు ♦ ప్రాఁకి ప్రాఁకి
గొలుసులచేఁ బిరం ♦ గులు కట్టి మోపెట్టి
లలి బురుజులమీఁద ♦ లాఁగి లాఁగి

తగరుమోరలయంత్ర ♦ తతి యుయ్యాలలు గట్టి
కోటవాకిళుల డీ ♦ కొల్పి కొల్పి
ప్రాణాలపై నాస ♦ మాని మార్కొని పోరు
నరిసేన స్వర్గాన ♦ కనిచి యనిచి

గీ. బరవసంబున రాజన్న ♦ వసుమతీశు
సేన భేదించెఁ జెన్నూరు ♦ మానవేంద్రుఁ
గంచుగుబ్బలతల్పులు ♦ మించుకోట
వెలుఁగుపడి శత్రుసేనలు ♦ పిచ్చలింప. 205

గీ. కోటతల్పులు బ్రద్దలు ♦ కొట్టి బిక్క
నూలుసేనలు లోఁ జొరఁ ♦ గాలు వెట్ట
నచటఁ జెన్నూరుబల మడ్డి ♦ యాపె దాని
నంత నిరువాగునకునుఁ బో ♦ రగ్గలించె. 206

చ. కనుగొన నీటె లీటెలునుఁ ♦ గత్తులు కత్తులు విండ్లు విండ్లు పో
రెనో యనునట్టు లేపుమెయి ♦ రెండుబలంబులు పోరి పోరి మెం
దును నెడ మీయ కిర్వురునుఁ ♦ ద్రోపుడులాడుచు వెక్కురందు నిం
దునుఁ బడి యీల్గుచుం డఁగఁ గ ♦ నుంగొని సాహస మొప్ప నంతటన్.

మ. ఘనవేదండము డిగ్గి వేగ తనకం ♦ ఖాణంబుపై నెక్కి చే
తనిశాతాసి ధరించి సేనలకుఁ బ్రో ♦ త్సాహంబుఁ గల్పించి రా
జనభూపాలుఁడు త్రోసి ముందు నడుపన్ ♦ సైన్యంబు నాల్కొంచు శ
త్రునికాయంబును ద్రుంచి దుర్గమును దో ♦ డ్తోఁ జొచ్చె నత్యుద్ధతిన్.

ఉ. వచ్చెను వచ్చె నేపుమెయి ♦ వైరిసమూహము మృత్యుదేవతం
దెచ్చెను తెచ్చె నేమి యిఁకఁ ♦ దిక్కు బలంబులు పోరి పోరి లోఁ

జచ్చెను చచ్చె నెవ్వ రిఁక ♦ జాలుదు రాజి కటంచు నార్పుచుం
గ్రొచ్చర వెన్క కొత్తిగిలె ♦ రాజనధాటి కరాతిసైన్యముల్. 209

మ. ఇటు చెన్నూరునృపాలుదుర్గము మహో ♦ ద్వృత్తిం విభేదించియు
త్కటశౌర్యంబున బిక్కనూల్బలము లు ♦ ద్యద్వైరిరాడ్వ్యూహమప
ర్యటదుత్తుంగనికేతనంబు తమరా ♦ జాధీనముం జేయ వి
స్ఫుటబాహాబలదర్ప మేర్పడఁ గ నా ♦ భూభర్త యత్యుద్ధతిం. 210

సీ. బంగారురంగులు ♦ పరవంజుఘనశతాం
గములగంటలని స్వ ♦ నములతోడ
మావటీలుహసాదు ♦ మన్నించిపెల్లుబ్బు
కెరలుమత్తేభఘీం ♦ కృతులతోడ
సాహిణు ల్మొనసి కై ♦ జాచేయఁ దలలూచు
తతతురంగమ హేషి ♦ తములతోడ
సంగ్రామరంగదు ♦ ర్జయు లైన మాస్టీల
పటుతరంబు లగు నా ♦ ర్భటులతోట

గీ. గడఁగి చెన్నూరుకోట ల ♦ గ్గలనుదాటి
తద్విభు సదమదింప య ♦ త్నంబు సలుప
హస్తముద్రిక కరవాల ♦ మతఁడు దెచ్చి
యొఱఁగి రాజేశ్వరున కిచ్చి ♦ యిట్టు లనియె. 211

మ. రమణీయోన్నతభర్మహర్మ్యములతో ♦ రాజిల్లు నీదుర్గముం
దమస్వాధీనము సేసి తిన్ననుఁ గృపా ♦ ర్ద్రిం బైనచిత్తంబుతో
క్షమియింపం దగు సాపరాధుఁడను యు ♦ ష్మద్దాసుఁడ నీమ్రపదా
బ్జముల న్వ్రాలినవాఁడ దీనుఁడను రా ♦ జా? రాజరాజేశ్వరా?

మ. అని చెన్నూరువిభుండు నమ్రుఁ డయి దీ ♦ నాలాపపూర్తేయుచుం
దనసర్వస్వము నొప్పఁ జెప్పి శర ణ ♦ న్నం రాజరాజేశ్వరుం
డనుకంపాయతచిత్తుఁ డై యతని నె ♦ య్యంబొప్ప మన్నించి నే
ర్పున న్యాసయ్యొదుఖానుసాహెబువశం ♦ బుం జేసె బిత్తాతుఁడై.

గీ. కనికరంబున నయ్యెదు ♦ ఖానుఁ డతనిఁ
బట్టి మహామదునగరవ ♦ ప్రమున బంది
ఖానలో నుంచి యతనిదు ♦ ర్గంబుఁ జొచ్చి
వానిసిరి యెల్ల రాజన్న ♦ వశము సేసె. 214

శా. ఆరాజేశ్వరపార్థివుం డిటు మహీ ♦ యశ్శక్తి దుర్మార్గులం
గ్రూరారాతుల నుక్కడంచుచు మహిం ♦ గోల్కొండధాత్రీంద్రుస
త్కారంబు ల్గొను చంతకంతకును సం ♦ స్థానంపుఁబేర్వాసి వి
స్తారం బై చెలఁగం గ రాజ్యమునుదం ♦ చత్ప్రీతి నేలెం భువిం

గీ. తివిరి రాపాకలక్ష్మీప ♦ తిప్రణీత
ముఖ్యభరతాయుగభ్యద ♦ యాఖ్యకృతికి
నాథుఁ డై యురుకీర్తిస ♦ నాథుఁ డయ్యె
నవని నీరాజరాజేశ్వ ♦ రాఖ్యవిభుఁడు. 216

గీ. అతనియర్ధాంగలక్ష్మి రం ♦ గవ్వతల్లి
బీదలకుఁ గల్పవల్లి సా ♦ ధ్వీమతల్లి
హరిహరపదాబ్జచాలోల ♦ యతిసుశీల
యమలగుణజాల సత్కరు ♦ ణాలవాల. 217

క. ఆరాజేశ్వరభూవరుఁ
డారంగమసాధ్వియందు ♦ నతిమోద మ్మిం

పారం గనె నేవురను గు
మారుల ననమానరూప ♦ మహితుల నెలమిఁ. 218

సీ. వీరాగ్రసరుఁ డైన ♦ పెద్దరాజేశ్వర
రాయం డవక్రప ♦ రాక్రముండు
శిష్టవర్తనుఁ డైన ♦ చిన్నరాజేశ్వర
రాయం డసమసూన ♦ సాయకుండు
శ్రితవత్సలుఁడు సదా ♦ శివరెడ్డి పండిత
బృందంబునకుఁ బెద్ద ♦ వేల్పుగిడ్డి
నయకోవిదుండు న ♦ న్నారెడ్డి యాశ్రిత
సమితికిఁ గల్పవృ ♦ క్షములదొడ్డి

గీ. యనఘమూర్తి సంగారెడ్డి ♦ జనవిభుండు
సుగుణగణఖని యసహాయ ♦ శూరుఁ డతని
నెన్నఁ దల మానె రాజరా ♦ జన్నపున్నె
మతనిపుత్త్రిలు లోకవి ♦ ఖ్యాతయశులు. 219

వ. ఈవడువున శ్రీరాజరాజేశ్వరకరుణావిశేషంబున నేవురఁబుత్త్రరత్నంబుల న్వడసి వారియందు సదాశివరెడ్డిధరావరుని మెదుకుసంస్థానాధీశ్వరునకును సంగారెడ్డినృపలలాముని పటంచెరువుసంస్థానపాలునకునుఁ దత్తులం గావించి యాదొరలవంశంబులు పావనంబులు సేసి తనరాజ్యంబును దక్కినపుత్త్రిలయధీనంబు సేసె. 220

శా. ఆపుణ్యాత్మునిపుత్త్రులం దిరువు ర ♦ ట్లన్యాచలాభర్త లై
రాపై ముప్వురిలోన నగ్రజుఁడు ధీ ♦ రాత్ముండు రాజేశ్వర
క్ష్మాపాలుండు నిజానుజు ల్గొలవ సం ♦ స్థానంబునన్ ధర్మముల్
దీపింపం బ్రజ నేలె శాశ్వతయశ ♦ క్షేమాభిరామాకృతిన్. 221

సీ. దక్కనుసేనలఁ ♦ దరిమి మరాటీల
సేనలు కయ్యంబు ♦ సేసినపుడు
భద్రాద్రి చెన్నూరు ♦ పాలవంచాది రా
జన్యు లల్లరి క్రిందు ♦ సలిపినపుడు
గోలకొండ హాజీ ర ♦ గు మునిరుల్ముల్కు దరి
వ్యము లేక చిక్కులు ♦ పడ్డయపుడు
తనసేన లెల్ల జీ ♦ తముల కై పోరాడి
బిట్టుకష్టములను ♦ బెట్టినపుడు

గీ. వలసిన ధనంబు వలసిన ♦ బల మమరి యు
వలసినవి యెల్ల నొసఁగి తో ♦ డ్పడియెఁ దాను
రాజరాజేశ్వరుఁడు నిజాం ♦ రాజునకును
జేసినమహోపకారంబు ♦ సెప్పఁ దరమె. 222

సీ. భూలోకదేవేంద్ర ♦ మూర్తి దక్కనునవా
బంతటివాఁడు త ♦ న్నాదరింప
నైదంయుగీనక ♦ ర్ణావతారుఁడు రాజ
చందులాలా తన్ను ♦ సత్కరింప
లోకత్రయీరాజమో ♦ త్సేకుఁ డై తగు మునీ
రుల్ముల్కు తనకు బి ♦ రుదము లొసఁగ
పాలవంచాదిభూ ♦ పాలలోకము తన
యాజ్ఞకు బద్ధు లై ♦ యడఁగి యుండ

గీ. నాత్మముద్రాంకితంబు లై ♦ నట్టిదాన
పట్టికలు భూమి నెల్లెడఁ ♦ బ్రబలుచుండ

మించె రాజేశ్వరవిభుండ ♦ మేయవిశ్వ
మండలాధీశుఁ డగుచు గో ♦ ల్కొండసీమ. 223

చ. ఒకయెడ ఫ్రెంచివారు మన్త్రి♦యొక్కఁడవహాణులుఁజొచ్చి యిండియా
సకలము నావరించుచు ని ♦ జామునకుం బునహోధరాధిభ
ర్తకు మహిశూరురాజునకు ♦ దంపటికుంపటి వెట్ట నే మెఱుం
గక వడి వారు పోరిరి ప ♦ కాపక నవ్వుచు వీరు చూడఁ గన్. 224

ఉ. ఆకలహంబు సందు గొని ♦ హైదరబాదునఁ బాళిగాం డ్రిదే
మా కద నంచు లేచి పలు ♦ మాఱెదిరింప నవాబువారిఁ బో
నీక యడంచి రాఁదగిన ♦ యెక్కటిపీరునిఁ బంపు మన్న ను
త్సేక మెలర్ప నాతని వ ♦ జీరు మునీరులుముల్కు నంతటన్. 225

మ. ఘనదోర్దండవిఖండితాఖిలరిపు ♦ క్ష్మాపాలలోకుండు తీ
వ్రనిదాఘారుణదివ్యమూర్తి మన కా ♦ పద్బాంధవుం డెంతయు
న్ఘనరాజేశ్వరరాయభూరమణుఁ డ ♦ స్మన్మిత్రఁ మీ కార్యము
న్ఘనకుం జేయు నటంచు నావిభున కీ ♦ మాట ల్వాడి నెల్పిరన్. 226

ఉ. ఆయతసేన గొల్వ నతఁ ♦ డామహదేవపురంబుచెంత సే
నాయుతు లై యెదిర్చిన య ♦ నంతబలాఢ్యులఁ బాళెగాండ్ర న
ల్పాయులఁ జేసి వారిసిరి ♦ యంత నిజాము న కియ్య మెచ్చి వ
హ్వా యని నిండుకొల్వున న ♦ వాబతనిం గడుసత్కరించుచున్.

సీ. సూరతుముత్యాల ♦ సొబగొందు ఖిన్తాబు
నందుఁ జేసిన నిల్వు ♦ టంగి యొకటి
మగరాతురా నిగ ♦ నిగలసర్పేంచు ను
బరిధవిల్లెడు వెలి ♦ పాగ యొకటి

పచ్చలపిడితోడఁ ♦ గచ్చుమీఱు హజారంగు
తో సొగ సగు చంద్రి ♦ హాస మొకటి
బిరుదులతోఁ దన ♦ పేరుచెక్కిన కెంపు
తా యొసంగెడు నంగు ♦ళీయ మొకటి

గీ. యొసఁగి దయ దనివార న ♦ వ్వసుమతీశు
నవని మహదేవపురమండ ♦ లాధిపతిఁ గఁ
జేసి తనముఖ్యసఖునిఁ గాఁ ♦ జేసికొనియె
నిట్లు రాజేశ్వరనృపాలుఁ ♦ డేపు మీరి. 228

ఉ. మిక్కుట మైన నేస్తమున ♦ మీరుమరావులతోడఁ బెంచి ధీ
ధిక్కృతదేవతీర్థు డయి ♦ దివ్యవిభావసుభాతి వెల్గుచుం
జక్కనిత్రోవ రాజ్యమును ♦ సల్పె వజీ రగు చందులాల త
న్నక్కజ మైనసఖ్యమున ♦ నారసి మిక్కిలి గౌరవింపఁ గన్. 229

మ. తనకీర్తిద్యుతిజాల మెంతయు హరి ♦ త్ప్రాంతంబుల న్నిండ భూ
మిని రాజేశ్వరుఁ డేలి పుత్త్రికులు లే ♦ మిం జేసి గారాబుభ్రా
తృని నన్నాధిపు సింహసంహననమూ ♦ ర్తిం దివ్యశృంగారగా
త్రుని సింహాసనపట్టభద్రుని గఁ దో ♦ డ్తోఁ జేసె ధర్మాత్ముఁ డై. 230

సీ. తల లెత్తనీక యు ♦ ద్ధంబులోఁ బగతుఱ
సైన్యంబుతోఁ బోరు ♦ సలుపునపుడు
స్మరకళానిపుణుఁ డై ♦ చతురవేశ్యాంగనా
సమితితోఁ గ్రీడించు ♦ సమయమందుఁ
బ్రజ్ఞాతిశయ మేఱు ♦ పడఁ గ విద్వత్సింహ
ములతోడ గోష్ఠిలోఁ ♦ బొలుచువేళ

నతికృపాలోలుఁ డై ♦ యర్థిజనంబుల
కోర్కులత్యాసక్తిఁ ♦ గూర్చుతఱిని

గీ. నరులు కిన్నరులు ను దేవ ♦ గురులుఁ కల్ప
తరువు లితనికిఁ దుల్యులే ♦ ధరణి నెంద
ఱేని యని తన్ను జను లెన్న ♦ నెన్నికఁ గని
పొలిచె విశ్వంబులో నన్న ♦ భూవిభుండు. 231

చ. అతని నిశాతహేతికి భ ♦ యంపడి పాఱనివైరులుం దదా
కృతిఁ గని హాళిఁ జెందని మృ ♦ గేక్షణలుం దదనూనదానసం
గతిఁ గొనియాడి కైసరులు ♦ గట్టని సత్కవులుం దదీయపాం
డితిఁ గని యీసుమై దలలు ♦ డించని సూరులు లేరిలాస్థలిన్. 232

మ. అలంఘుం డానరపాలుఁ డాత్మసుతు శౌ ♦ ర్యప్రాభవోపేతు ని
ర్మలచారిత్రు * నుమాపతీంద్రు నిజసా ♦ మ్రాజ్యంబునందుంచి ని
చ్చలు యుద్ధంబులు సేయుటందు ధనయో ♦ షానృత్యసంగీతలీ
లలయందున్ బహులోలచిత్తుఁ డయి కా ♦ లంబాదట స్బుచ్చుచున్.

మ. రమణీయోన్నతశృంగసంకలితవ ♦ ప్రం బొందు బాస్వాదగ్రా
మమునం గట్టి మనోహరంబు లగు హ ♦ ర్మ్యవ్రాతముల్ప్రాఁకఁజే
సి మనోజ్ఞాయతవారియంత్రతతి భా ♦ సిల్ల న్మహోద్యానజా
లము వేయించి నిరంతరంబు సుఖలీ ♦ లచ్చెన్నుమీఱ న్గడున్. 234

గీ. వీరరసమందు మఱియు శృం ♦ గారరసము
నందుఁ గడు రుచి గలిగి య ♦ న్నాచలేంద్రుఁ
డాత్మసతి గుణవతి జాన ♦ కమ్మ తన్నుఁ
గొలువ నతివైభవంబుతోఁ ♦ బొలిచె మఱి యు. 235

---

* హిజరీ 1206 సం॥లో రాజా ఉమాపతిరావుగారు జన్మించిరి.

ఉ. దాడులు దీటుచుం దురక ♦ దాడులు దాడలు దీసి పైఁకి రా
నోడక పెక్కుసార్లు బహు ♦ యుద్ధము లుద్ధతిఁ జేసి వారిఁ జ
క్కాడెను మొక్కలీఁ డనఁ గ ♦ నన్నృపాలుఁడె కాక యీ దురే
పోడిమి రాజవంశమునఁ ♦ బుట్టిన మాత్రన నెల్లరాజులున్. 236

చ. అతనిసుతుండు మాపతి ధ ♦ రాధిపుఁ డూర్జితశక్తి లోకస
న్నుతమతిఁ దంద్రియానతి మ ♦ నోగతి నుంచి ప్రజ ల్సుఖంబు గాఁ
బ్రతుకు తెఱం గెఱింగి నయ ♦ భక్తియు యుక్తియు ధర్మమార్గసం
గతి యుఁ దొలంగ కేలెం ధరఁ ♦ గన్న నృపు ల్దనుఁ జూచి మెచ్చఁగన్.

చ. అనయము మ్లేచ్ఛభాష గడు ♦ నాస్థఁ బఠించి మసన్న వీషరీ
ఘను నతికష్టసాధ్య మయి ♦ నట్టి ప్రబంధములం బ్రగల్భుఁ డై
తనఘనపాండితిం గని స ♦ తంబు ను మహాల్విజనంబు విస్మయం
బును గొన విద్యఁ బూర్ణుఁ డయి ♦ పొల్చె నతండు కుశాగ్రబుద్ధియై.

చ. ప్రణుతగుణాళికి న్ననికి ♦ ప ట్టయి యొప్పు భవానియున్ సతీ
మణియగు నట్టిలచ్చవస ♦ మాహ్వయయుందనుఁ గొల్వ సంతత
త్రిణయనపాదపద్మపర ♦ .ధీయుతుఁ డై మఱి దేవభూసురా
గ్రణులను భక్తిఁ గొల్చుచు జ ♦ గంబున నవ్విభుఁ డొప్పె నొప్పుచున్.

మ. భగవంతు న్మదిఁ బాదుకొల్పి నియతిం ♦ బద్మాసనాసీనుఁ డై
భగవద్గీతలు చేతఁ బట్టుకొని యం ♦ భఃకేళి దేలుం దిరం
బు గఁ బద్మాకరమధ్యభాగమున నా ♦ భూభర్త తద్భక్తి కీ
డగు నే నారదపుండరీకమునిము ♦ ఖ్యవ్రాతసద్భక్తి యున్. 240

సీ. అట్టిరాజేంద్రుని ♦ ల్లాండ్రిలోఁ బెద్దాకె
పరమపవిత్రి భ ♦ వానియమ్మ

రామేశ్వరాఖ్యుని ♦ రామచంద్రాఖ్యునిఁ
గొడుకుల నిర్వురఁ ♦ బడసెఁ బిదపఁ
బినభార్య లచ్చవ్వ ♦ గనె రాజరాజేశ్వ
రాఖ్యుని సోమేశ్వ ♦ రాభిధాను
రాఘవేంద్రాహ్వయుఁ ♦ గ్రమమున మువ్వుర
సుతులను వీ రేవు ♦ రతులరీతి

గీ. నెసఁగుచుండంగ నాయిద్ద ♦ రిసతులకును
నగ్రిసుతు లైన రామేశ్వ ♦ రాహ్వయుండు
మఱియు రాజేశ్వరాఖ్యుండు ♦ నొరిమఁ గలసి
ధరణి నేలిరిరాజాంక ♦ బిరుదు లెనసి. 241

సీ. సర్వసర్వంసహా ♦ జలజాతనేత్రికుఁ
దమభుజాగ్రములు సా ♦ ధములు సేసి
కళలకు నెళ వైన ♦ కల్మికిఁ దమముఖ
కమలము ల్నాట్యరం ♦ గములు సేసి
అసదృశకీర్తిసా ♦ రస ముఖ కాత్మీయ
గుణసమూహము పట్టు ♦ కొమ్మఁ జేసి
త్రైలోక్యవినుతప ♦ ద్మాకుంభకుచ కాత్మ
భవనంబె యుద్యాన ♦ వనముఁ జేసి

గీ. ప్రభుత యును విద్య విఖ్యాతి ♦ భాగ్యగరిమ
వెలయు రామేశ్వరాఖ్య పృ ♦ ధ్వీవరుండు
రాజరాజేశ్వరాఖ్యధ ♦ రావరుఁడు నుఁ
బొలిచి రందు రామేశ్వర ♦ భూధవుండు. 242

సోమేశ్వరరావు బహద్దర్ వారిజననం హిజరీ 1244 సం॥

మ. తనమేధావిభవంబు పొల్పెసఁగ నాం ♦ ధ్రింబందున న్లేచ్ఛభా
ష నసాధ్యం బగు పాండితిం గని మహీ ♦ పావంతు లాత్మీయవి
ద్యను శ్లాఘింపఁ గ గద్యపద్యయుతకా ♦ వ్యవ్రాతము ల్పార్సిభా
షను గావించె న వెల్ల నిప్పుడు ను వి ♦ స్తారంబు లై యొప్పెడుఁ.

మ. తనబాహాబలదర్ప మేర్పడఁ గఁ బ్రా ♦ తర్వేళ వ్యాయామఖే
లనలోలాత్మకుఁ డై యతండు నవలీ ♦ లం ద్రిప్పు ముద్రాదిసా
ధనజాలంబు బలాఢ్యపూరుషకర ♦ ద్వంద్వంబుచే నైన నె
త్త నసాధ్యం బయి యొప్పుచుండుఖురళీ♦ధామంబునందిప్పుడున్.

గీ. ఇట్లు రామేశ్వరక్షమా ♦ ధీశమౌళి
రాజరాజేశ్వరుండు ను ♦ రాజ్య మేలి
యచిరకాలంబులోన స్వ ♦ ర్గాధిపత్య
మునకుఁ బట్టాభిషిక్తులై ♦ చనిరి చనిన. 245

గీ. తత్సపత్నీకుమారసో ♦ దరులు రామ
చంద్రసోమేశ్వరాఖ్య ర ♦ సాతలాధి
పతులు రాజ్యంబు పాలించి ♦ రతులకీర్తి
సాంద్రు లయి యందు శ్రీరామ ♦ చంద్రవిభుఁడు. 246

సీ. తల్లిదండ్రులమాట ♦ దాఁటనొల్లక పెద్ద
యడవుల నిడుములు ♦ వడినవార్త
సవతితమ్ముల నాత్మ ♦ సహజన్ములగతిమే
లరసి ప్రేమించిన ♦ యట్టివార్త
శర ణన్న శత్రుప ♦ క్షమువారి నైనను
నాదరించి భరించి ♦ నట్టివార్త

లోకాపవాద మా ♦ లోచించి కూర్మిభా
ర్యనుం గూడఁ దొలఁగించి ♦ నట్టివార్త
గీ. విన్నవా రెల్ల సీతఁడా ♦ యినకులుం డొ
యంచు భ్రమఁ జెందునట్లు వ ♦ ర్తించెఁ బుడమి
నకలుషం బైన మార్గంబు ♦ నధిగమించి
రామచంద్రావనీశుండు ♦ రమ్యయశుఁడు. 247

ఉ. బాహుబలంబు శౌర్యముఁ గృ ♦ పారసము న్వినయంబునీతియున్
సాహసముం బ్రియోక్తులు ను ♦ శాస్త్రవివేకము మిత్రబాంధవ
స్నేహము విద్య యు న్విబుధ ♦ సేవయు దేవధరామరేంద్ర సం
దోహగురుప్రపత్తి యుఁ గ ♦ నుంగొన నాతని కొప్పు సాజముల్.

* చ. విమలగుణుం డతండు పృధి ♦ వీస్థలి ముప్పదిరెండువర్షము
ల్సముచితరీతి నేలి సక ♦ ళత్రము గా బహుయాత్ర లింతకా
లమున నె చేసి యంతట మ ♦ లంగ కొకానొకనాఁడు వృద్ధగా
తమి మునుగం గ బంధుసహి ♦ తంబు గఁ బైనము సేసి పోవుచోన్.

క. సేవింపఁ గఁ దలఁచిన గో
దావరి యిఁక మూఁడుమైళ్ళ ♦ దారి యనం గాఁ
ద్రోవను బరమపదముఁ గనె
నావిభుఁ డటు వల్లకొండ ♦ యను గ్రామమునన్. 250

ఉ. విశ్వసనీయధర్మగుణ ♦ విశ్రుతు లాతనితమ్ము లైన సో
మేశ్వరరాఘవేంద్రజగ ♦ దీశ్వరు లాతని కుత్తరక్రియల్
శశ్వదనూనశాస్త్రవిధి ♦ సల్పి స్వకీయపురంబుఁ జేరుచు
న్విశ్వభరంబుఁ దాల్చి తమ ♦ పేరిట సన్నదు లంది రంతటన్. 251

హిజరీ 1259 సంవత్సరములో నీవృద్ధ గోదావరీ యాత్ర జరిగెను.

చ. వయసునఁ బిన్న లయ్యును న ♦ పారవివేకము గల్గి ధర్మసం
చయము దొలంగ కుండఁ గడు ♦ చాతురిరాజ్యమునిర్వహించుచున్
భయము ను భక్తిం దోపఁ గ న ♦ వాబునుఁ గొల్చి సతంబువాని స
ద్దయ గడియించి రాజబిరు ♦ దంబుల నందిరి వారలిద్దఱున్. 252

ఉ. అందున సోమభూధవుఁ డ ♦ హర్పతి తేజుఁ డరబ్బిరోహిలా
లెందునఁ జూచినం బ్రజల ♦ నేఁచుచుఁ దద్దన మెల్ల దోచు చు
న్నం దగఁ జూచి యిప్పనియనారతమున్ జరుగంగ నూర కె
ట్లుందు నటంచు వారిపయి ♦ నుద్ధతిఁ జేసెను క్రందుకయ్యమున్.

వ. ఇట్లు సోమేశ్వరవిశ్వంభరేశ్వరుండు ప్రీతి లేని పరాక్రమంబునఁ
జెలరేఁగి చోరులు ను దురాచారులు నుఁ బ్రజాహింసకులు ను
నతిక్రూరులు ను రాజద్రోహులు ను రాక్షసకర్ములు ను నగు న
రబ్బిరోహిలాలపయిఁ దాఁడి వెడలి పెక్కుచోట్ల సందడికయ్యంబు
సలిపి వారియుక్కుఁ బో నడఁచి తనరాజ్యంబునందలి జీండ్రింబుం
బుచ్చి వైచె. మఱి యును నుజ్జయినీకొండుపుగల్లుజహగీరుదారులు
నిజాముపైఁదిరుగుపాటు చేసినపుడు నిజామునియానతిం గొని తమ్ము
నితోఁ దత్సేనం గలసి యామన్నెదొరలం బోరి వారిబలంబులు
నేలఁ గలపి యాత్మప్రభునకు జయం బాపాదించి తనధైర్యసాహ
సంబులను ధరణిం బ్రకటించె నంత. 254

సీ. వచ్చె వచ్చెన్గ సోమ ♦ వసుధావరుం డింకఁ
గోటమా టే మని ♦ క్రుంగువారు
కోట దాఁటెను పాక ♦ నాటిమన్నీ డింక
బలము లె ట్లని భయం ♦ పడెడివారు

బలములఁ జీకాకు ♦ పఱచె లచ్చవబిడ్డఁ
డిళ్ళు కె ట్లని తల్ల ♦ డిల్లువారు
నిళ్ళ కగ్గి రగిల్చె ♦ నిదె రాజవమగండు
బ్రతుకు టె ట్లని కాళ్ళఁ♦బడెడువారు

గీ. నయి యరబ్బీలు రోహిలా ♦ లడలి తనకుఁ
జెప్పక య ప్రాణములునర్థ ♦ మప్పగింప
దుష్టుల నడంచి రాజ్యమం ♦ దునఁ బ్రజలకు
సేమ మొదఁ గూర్చి యాత్రలు ♦ సేయఁ దలఁచి 255

సీ. శౌర్యంబునను సాహ ♦ సమున వివేకంబు
నందు వితరణంబు ♦ నందు మంచి
చదురున మత్రి సదా ♦ చారంబునను దేవ
భూసురార్చనముల ♦ భూతదయను
రాచకార్యమునందుఁ ♦ బ్రాభవంబున భోగ
భాగ్యంబులందు స ♦ ర్వంబునందుఁ
దనకు సమానుఁ డై ♦ తాఁ జేయుకార్యంబు
లం దెల్లఁ దనకు స ♦ హాయపడిన

గీ. కూర్మితమ్ముని సకలస ♦ ద్గుణగరిష్ఠు
రాజ్యమం దుంచి తనయభి ♦ ప్రాయములను
దెలిపి తా నేగఁ దలఁచిన ♦ దివ్యయాత్ర
సేవను గురించి సర్వంబుఁ ♦ జెప్ప నతఁడు. 256

ఉ. ఇంచుక చింత సేసి యిఁక ♦ నే మన లేక పు డన్నఁ జూచి మీ
రెంచినపుణ్యకార్యమున ♦ కే ప్రతిబంధము సెప్ప నెట్లు మా

మంచిది యాత్ర లెల్లనుఁ గ్ర ♦ మంబుగ సల్పి బిరాన మీరు రం
డంచుఁ బ్రణామము ల్సలిపి ♦ యన్ననుఁ దల్లినిఁ బంపి యంతటన్.

చ. భరతుఁడు మున్ను రాము నెడఁ ♦ బాసి యయోధ్యను నేలినట్టు స
చ్చరిత్రుఁడు రాఘవేంద్రవసు ♦ ధావరుఁ డేలెను దోమకొండ ము
ష్కరపరిపంథులు జ్జయిని ♦ కంగిస నాతనిపిక్క నాటి యు
క్కరిన తుపాకిగుండుకత ♦ నాత్మఁదలంచిమలంగుచుండఁగన్. 258

గీ. అతనిజాయ యనంతవ్వ ♦ యతిసుశీల
యామె నోమని నోములు ♦ నామె సేయ
నట్టిపున్నెంబులు ను నామె ♦ యాచరింప
నట్టి ధర్మములును ధర ♦ యందు లేవు. 259

ఉ. పమ్మినవేడ్క నిట్లునిరు ♦ పద్రవ మై తనరారు రాజ్యముం
దమ్మునియందు నుంచి తన ♦ తల్లినిఁ బుణ్యసతీమతల్లిఁ బ్రే
మమ్మున వెంటఁ బెట్టుకొని ♦ త్మాత్మవరుఁ డుత్తరమందు నున్న క్షే
త్రమ్ములు గొల్చి కాశిఁ జను ♦ దారిని సోమవిభుండు పట్టుచున్.

ఉ. పోవుచు నుండ నొక్కెడ జ ♦ బల్పురిచెంగట రామటెంకి నాఁ
గా వెలు గొందు గ్రామమునఁ ♦ గాలము సేసెను దల్లి సోమగో
త్రావరుఁ డుత్తరక్రియ య ♦ థావిధి నామె కొనర్చి యస్థులం
బ్రో వొనరించి మోసికొని♦పోయి సురాపగఁ జేర్చెఁగాసిలోన్. *

ఉ. ఇంపుగ నన్నపక్షిఁ దని ♦ యింపని యర్థిజనంబు భక్తి సే
వింపని దేవకోటి నడ ♦ పింపనిధర్మచయంబు నర్థిఁ జే
యింపనిపుణ్యకార్య మెన ♦ యింపని సద్వ్రతపుంజ మామె గా
వింపని యాత్ర లెందుఁ గని ♦ పింపవు లచ్చవపున్నె మన్నె మే.

---

* 1280 హిజరీ సంవత్సరమున కాశీయాత్ర జరిపెను.

సీ. లేవ నొల్లదు గదా ♦ లీలామయుని దేవ
దేవుని నాత్మఁజుం ♦ తించి కాని
నడువ నొల్లదు గదా ♦ నారాయణుని నామ
ముడివోని భక్తితో ♦ నుడివి కాని
కుడువ నొల్లదు గదా ♦ పుడమివేల్పుల కన్న
సంతర్పణంబులు ♦ సలిపి కాని
పండ నొల్లదు గదా ♦ పరమాత్మసత్కథ
లెవులార విని తృప్తిఁ ♦ జెంది కాని

గీ. పరమసతి యన్న సుగుణసం ♦ పన్న యన్న
ధర్మవతి నా సదాచార ♦ ధన్య యన్న
ధరణి సోమేశ్వరనృపాలు ♦ తల్లి యయిన
లచ్చవ మె కాక యగుదు రే ♦ లాతి సతులు. 263

గీ. అట్టి తల్లిని నిట్లు కృ ♦ తార్థురాలిఁ
జేసి సోమేశ్వరవిభుండు ♦ కాశిఁ బాసి
నిజపురంబునుఁ జేరి యా ♦ త్మజను లెల్ల
నింపుతోఁ గొల్వ రాజ్యంబు ♦ నేలు చుండె. 264

ఉ. సారగుణుండు సోమనృప ♦ సత్తముఁ డి ట్లలర న్నిజాముస
ర్కా రపు డాధరావరుని ♦ గ్రామము లెవ్వియొ చేర్చుకొన్నఁదా
నారసి యుక్తమైన వ్యవ ♦ హారములం జరిగింప శ్రీలఁ జె
న్నారెడు రాజధాని యగు ♦ హైదరబాదునుఁజేరి యచ్చటన్. 265

శా. ప్రాంచత్పుష్పలతాగృహంబులు విహా ♦ రారామము ల్వారియం
త్రాంచద్భూరిసరంబులన్ రుచిరసూ ♦ నాగారనిర్యన్మరు
త్సంచారార్హపథంబులు స్వాలయఁ బ్రా ♦ సాదంబులం గట్టి తా
సంచల్లీల వసించి చూడఁగలకా ♦ ర్యంబు ల్విచారించుచున్. 266

శా. సాలార్జం గను మంత్రిసత్తమునితో ♦ సఖ్యంబు గావించి వా
చాలాలిత్య మెలర్ప నాయనకు సంస్థానంపుమర్యాదలం
బోలం జెప్పిన నాతఁ డారసి యథా ♦ పూర్వంబు గా నిచ్చె ని
ష్టాలాపంబులఁ దేలు చావిభునికి ♦ న్న్యాయ్యంపు గ్రామంబులన్.

సీ. తురగలక్షణముల ♦ నరసి చూచెడు వేళ
సింధురంబుల విమ ♦ ర్శించు వేళ
సమరరత్నముల నా ♦ డెములు కట్టెడు వేళఁ
దేరులతీరు గు ♦ ర్తించు వేళ
క్షసాధనములు ♦ కనుగొని యెడు వేళ
శిల్పిశాస్త్రము పరీ ♦ క్షించు వేళఁ
దనరాజ్యమునుఁ గనుం ♦ గొనఁ గఁబోయెడు వేళఁ
దివిరి వేఁటఁ జన య ♦ త్నించు వేళ

గీ. నన్నిట నతిప్రగల్భుఁ డై ♦ యతిశయిల్లు
నఖుఁడు సోమేశ్వరవిభుండు ♦ సరస లేక
మంత్రి సాలారుజంగు స ♦ మ్మతి నెవి యును
జేయుఁ డెన్నం డనిన విశ్వ ♦ సింప వలయు. 268

సీ. నైజాము తానసఫ ♦ నగరంబుఁ బోవుచో
'స్వారితో నుండ నే ♦ ర్పఱచినాఁడు
* బొంబాయిలో నార్తు ♦ బ్రూకు చేసినసభ
వెస నగ్రపీఠ మి ♦ ప్పించినాఁడు

---

* హిజరీ 1289 సంవత్సరములో నీసభ జరిగెను.

హైదరబాదురా ♦ జ్యపు రైలు కంపిని
కార్యదర్శి గఁ జేయఁ ♦ గలిగినాఁడు
రక్షితసంస్థాన ♦ రాజన్యులం దెల్లఁ
బెద్ద గాఁ దను గౌర ♦ వించినాఁడు
గీ. మంత్రి సాలారుజంగు సో ♦ మక్షితీశ
మౌళి కొనరింపనట్టిది ♦ మహినిఁ గల దె
మైత్రియన్నను నదియెన ♦ మైత్రిగాక
మాటలకుఁ జేయుమైత్రి యు ♦ మైత్రి యగునె. 269
† చ. ప్రతతరిపుక్షమేశసమ ♦ వర్తికి నిండియచక్రవర్తికిం
బ్రతినిధి గారిపన్ప్రభువు ♦ వచ్చుతఱిం గలకత్త కేగి యం
దతనికి స్వాగతం బొసఁగ ♦ నంపిన మేల్సరదారులందు నీ
క్షితిపతి యొక్కఁ డై బహుళ ♦ కీర్తికి నెక్కె నిజాము చెంగటన్.
‡ క. హరిహర దేవాలయములు
నరు దగు సౌధములు సురుచి ♦ రారామంబు
ల్విరచించి దోమకొండకు
గరిమంబుం దెచ్చె శిల్ప ♦ కళ చెలువారన్. 271
ఉ. వారిధిలోతుఁ గన్గొని న ♦ భంబునుఁ జుట్టునుఁ గొల్చి తార ల
వ్వారిగ లెక్క పెట్టి పిద ♦ పంబ్రజ లెంచఁగ వచ్చు బువ్వ కే
కారుచుఁ గ్రామమందుఁ దన ♦ యండను జేర భరించి సోమధా
త్రీరమణుండు సాదమిడి ♦ పెంచినబీదలసంఖ్య మొత్తమున్. 272

† హిజరీ 1302 సంవత్సరములో రిపన్ గారి సందర్శనము.
‡ హిజరీ 1293 సంవత్సరములో రాజాసోమేశ్వర రావుగారి దేవాలయములు నిర్మించిరి.

* సీ. రావాలుతుమహాలు పే ♦ ర నెసంగు సౌధాంత
రమున నైజాముద ♦ ర్శనము సేసె
¶ గ్రామంబులో బీద ♦ సాదల రక్షించి
పడసె మహాబల ♦ వంతబిరుదు
రెసిడెంటుప్లౌడ న ♦ ర్మిలి గౌరవింపం గ
నతనితోఁ బెంచెస్నే ♦ హంబు మఱియు
$ మొనసి తులాభార ♦ మును దూఁగి ధన మెల్ల
బ్రాహ్మణపఙ్క్తికిఁ ♦ బంచిపెట్టె
గీ. నేకవారాన్నభోజనం ♦ బెనసె హరిహ
రోత్సవంబులు మిగులఁ బెం ♦ పొందఁ జేసె
సదమలాచారగరిమంబు ♦ సంతరించె
దోమకొండపురీశుండు ♦ సోమవిభుఁడు. 273
సీ. వేనవేల్ రూప్యముల్ ♦ వెచ్చించి కొని తెచ్చె
సీమసీమలనుండి ♦ సింధురములు
వరహాలప్రోవులు ♦ పఱచి తెప్పించె ది
గ్దేశంబులందుండి ♦ తేజులగమి
కోటానకోట్లు ప్రో ♦ గులు వోసి విలిచె దీ
పములఁ బోలెడురత్న ♦ పటలములను
గణనకు మీఱురో ♦ క్క మొనంగి రప్పించె
దినుసుదినుసు పేర్ల ♦ తేర్ల బారు

* హిజరీ 1306 సంవత్సరములో నీమర్యాద జరిగెను.
¶ హిజరీ 1311 సంవత్సరములో మహాబలవంత బిరుద మియ్యబడెను.
$ హిజరీ 1311 సంవత్సరములో జరిగినది.

గీ. స్వర్ణ మెత్తున కెత్తుగాఁ ♦ బోరవైచి
కొనియె సురభులఁ బోలెడు ♦ గోగణంబు
కుంచములతోడ మొహరీల ♦ ఁగొలిచి విలిచెఁ
జీనిచీనాంబరంబులు ♦ చిత్రములుగ. 274

సీ. తనకంటె నెక్కుడు ♦ ధనమున్నవారునుఁ
దనకంటె గొప్పసం ♦ స్థానపతులు
తనకంటె మేటిప ♦ దముల నుండెడివారు
తనకంటె విద్యఁ బె ♦ ద్దలగువారుఁ
దనకంటె సాహస ♦ ధైర్యముల్ గలవారు
తనకంటెఁ జాతుర్య ♦ మెనయువారు
దనకంటె నెక్కుడు ♦ దాతలైతగువారు
తనకంటెఁ బూజ్యులై ♦ తనరువారు

గీ. తనకు మర్యాద లొసఁగుచుఁ ♦ దనసమీప
వర్తులై తనసుగుణసం ♦ పదల నెపుడు
కీర్తి సేయంగ గాంభీర్య ♦ మూర్తి యగుచు
వరలు సోమేశ్వరావనీ ♦ వల్లభుండు 275

సీ. బర్ఫీ పేడా జిలా ♦ బాలు నా దగు ఁపిండి
వంటలు లెస్సగా ♦ వండఁ జేసి
ప ప్పూరుబిండ్లు ద ♦ ప్పళము లప్పళములు
గొజ్జులు బజ్జులు ♦ గూర లమర
నూకలు దేరి క ♦ న్నులకు నింపగు కమ్మ
నేయి చేరలకొలం ♦ దిని యొసంగ

మృష్టాన్న మిడు భక్తి ♦ మేకొన సద్విజో
త్తములకుఁ బక్షప ♦ క్షమును విడక

గీ. హరపదాంభోజచింతనా ♦ పరుఁడు విమల
కీర్తియుతుఁడు సదాచార ♦ మూర్తి కలుష
దూరుఁ డఖిలాశ్రితజనమం ♦ దారసముఁడు
దోమకొండపురీశుండు ♦ సోమవిభుఁడు. 276

సీ. సేతువు మొదలు కా ♦ శికదాఁక నున్నట్టి
సకలపుణ్యక్షేత్ర ♦ సముదయంబు
సకుటుంబము గఁ బెక్కు ♦ సార్లు సేవించెను
కొడుకులఁ గొడుకుల ♦ కొడుకుల మఱి
కొడుకులమనమలఁ ♦ గూడఁ బ్రేమించెడు
భాగ్యంబు వడసెన ♦ వాబు తన్ను
మన్నింపఁ గా దొడ్డ ♦ మన్నెహజారీల
తోడసఖ్యముఁ బెంచెఁ ♦ దుచ్ఛులయిన

గీ. వారి నెల్లర భర్జించి ♦ దూరముంచె
సదమలం బైన విఖ్యాతి ♦ సంతరించెఁ
గామినేన్యన్వవాయరా ♦ కావిధుండు
దోమకొండపురీశుండు ♦ సోమవిభుఁడు. 277

సీ. తనయొద్ద నున్నత ♦ త్తడులతండంబును
దనయొద్ద నున్నదం ♦ తావళములు
తనయొద్ద నున్నర ♦ త్నములసంపద యునుఁ
దనయొద్ద నున్నర ♦ థముల గములు

తనయొద్ద నున్నవ ♦ స్త్రమ్ములపఙ్క్తులు
తనయొద్ద నున్నచి ♦ త్తరులగుంపు
తనయొద్ద నున్నయ ♦ స్త్రప్రకరంబు ను
దనయొద్ద నుండుగో ♦ ధనము నెల్ల

గీ. దేశదేశంబు లెల్లనుఁ ♦ దిరిగి తిరిగి
కోరినధనంబుతో వెలఁ ♦ గొన్న వపుట
రాజరాజాధిరాజదు ♦ ర్లభ్య భూతి
విశ్వమున నొప్పె సోమధా ♦ త్రీశ్వరుండు. 278

సీ. తనసౌధపఙ్క్తులు ♦ గనుగొన్నవారికి
నింగ్లాండులో లండ ♦ నేమి లెక్క
తనవిహారారామ ♦ తతిఁ గన్నవారికిఁ
బ్రాంసులోఁ బారి సే ♦ పాటివింత
తనతపోమందిరం ♦ బును గన్నవారికి
టిబెటులోలాస దే ♦ టిగడుగొప్ప
తనశస్త్రశాలలు ♦ గనుఁగొన్నవారికి
జెరుమనిలోష్పెపీ ♦ ల్డరు ద దెంత

గీ. అనుచు గర్వించుటకుఁ దగి ♦ నట్టిమంచి
నాగరికతలచేత వి ♦ న్నాణ మయిన
వస్తువులచేత నొప్పునై ♦ శ్వర్యములను
* వరలు సోమేశ్వరావనీ ♦ వల్లభుండు. 279

ఉ. అమ్మహిపాలుధర్మ్మసతి ♦ నైమె నుతిఁ గాంచెను రాజవాంబ యా
యమ్మ పతివ్రతాత్వమున ♦ కామెసుశీలత కామెధర్మకా

* హిజరీ 1316 సంవత్సరములో పరమపద మొందిరి.

ర్యమ్ముల కామెసద్గుణప ♦ రంపర కాయమపుత్త్రపౌత్త్రభా
గ్యమ్మున కామెసంపదకుఁ ♦ గానఁ గ రాదు సదృశు మెందునుఁ. 280

సీ. అఖిలసజ్జనులకా ♦ మ్యార్థంబు లరయం గఁ
గదలనేర్చినకల్ప ♦ కం బనం గ
బీదసాదులకోర్కు ♦ లాదట నెఱుఁగ మా
టాడ నేర్చిన వేల్పు ♦ టావనంగఁ
దనకల్మి బుధులకు ♦ వినియోగ మొనరింప
నెఱఁగి వచ్చిన మేరు ♦ గిరి యనం గ
నామమాత్రమున నుం ♦ డఁ గ నోప కొకరూపు
దాల్చి పొల్చెడుమహా ♦ దార్య మనఁ గ

గీ. నప్రతిమధారుణీసురా ♦ న్నప్రదాన
జాతకౌతూహలాంచిత ♦ సదయహృదయ
సద్గుణకదంబ ముఖజిత ♦ చంద్రబింబ
వెలయు రాజవ్వతల్లి సా ♦ ధ్వీమతల్లి. 281

సీ. అనుకూలుఁ డై ప్రాణ ♦ మట్టులు తన్నుఁ బ్రే
మించు ప్రాణేశు సే ♦ వించుభాగ్య
మమలగుణాన్వితు ♦ లై యెసంగెడు పుత్త్ర
పౌత్త్రప్రపౌత్త్రులఁ ♦ బడయుభాగ్య
మాశ్రితదారిద్ర్య ♦ హరము గాఁ దదభీష్ట
జాలంబుఁ దీర్పఁ గాఁ ♦ జాలుభాగ్య
మతిగుణవతి యు మ ♦ హాపతివ్రత యంచుఁ
జెలఁగు విఖ్యాతియా ♦ ర్జించుభాగ్య

గీ. మనుఁగుఁగొడుకులు మనుమలు ♦ మనుమరాండ్రు
కూఁతులును మఱి కోడండ్రు ♦ గొలువ జీవి
తేశ్వరునిమ్రోల బ్రహ్మైక్య ♦ మెనయు భాగ్య
మెవరికిలభించు నొక్కరా ♦ జవకుఁ గాక. 282

సీ. పాలమున్నీటిలో ♦ పల సుధాంశునిలీలఁ
బూవులోఁ గమ్మని ♦ తావిపగిది
శుక్తికోటరమున ♦ ముక్తాఫలమురీతిఁ
బెరుగున గరగర ♦ వెన్నమాడ్కి
నిక్షుదండంబున ♦ నింపైనరుచిపోలె
సప్తాశ్వులోనఁ దే ♦ జంబుఠేవఁ
జంచలాలతయందు ♦ శక్తిచందంబునఁ
బరమాత్మునెమ్మదిఁ ♦ గరుణకరణి
గీ. ధరణి సోమేశ్వరనృపాల ♦ ధర్మపత్ని
రాజవసతీమతల్లిగ ♦ ర్భమునఁ బొడమె
నీకృతీశుండు సుశ్లోకుఁ ♦ డిద్ధగుణుఁడు
రమ్యశీలి యుమాపతి ♦ రాజమౌళి. 283

ఆశ్వాసాంత పద్యములు.

శా. ప్రాలేయాచలకన్యకాధవపదా ♦ బ్జాతాసవోత్పర్యట
ద్రోలంబాయితదృక్ప్రసారరుచిర ♦ భ్రూన్యస్తహస్తప్రణా
మాలంకారయుతానతాననసము ♦ ద్యద్భూసురాశీర్వచో
జాలశ్రీసముపాత్తపూజ్యతమరా ♦ జ్యప్రోజ్జ్వలద్దోర్బలా. 284

చండకరకిరణఘృణిమణి
కుండలమండితకపోల ♦ కుజనవిఫాలా
దండితరిపుభూపాలా
యండజవాహనపదాంబు ♦ జార్చనలోలా. 285

మాలిని. నిరుపమగుణధామా ♦ నిర్మలానందసీమా
పరమకులపవిత్రా ♦ పండితస్తోత్రపాత్రా
తురగగమనదక్షా ♦ తుండితారాతిపక్షా
సురుచిరతమగాత్రా ♦ సోమభూపాలపుత్త్రా. 286

గద్య.

ఇది శ్రీసర్వమంగళానాథ కరుణాసనాథ రామలక్ష్మాంబా
బుచ్చివేంకయమంత్రీంద్రపుత్త్ర ఆదిపూడికులపవిత్ర
బుధవిధేయ ప్రభాకరనామధేయప్రణీతం
బయిన యుమాపత్యభ్యుదయమను
కామినేనివంశచరిత్రంబు స
ర్వంబు నేకాశ్వాసము
సమాప్తము.
శ్రీ.

శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషానిలయము
సుల్తాన్ బజారు - హైద్రాబాదు

ఈ దిగువ పేర్కొనబడిన తేదినాడు కాని అంతకు పూర్వము కాని ఈ పుస్తకము వాపసు చేయవలెను. (తిరిగి ఈయవలెను)

10 JUN 1961	

దేవరాయ ఆంధ్రభాష
నెం. ....

ప.సం: ఆధునిక ఏ-4

రచయిత ప్రభాకరకవి, ఆదిపూడి

పుస్తకము ఉమాపత్యభ్యుదయము, [illegible]

ఈయవలసిన తేది.	ఈయవలసిన తేది.	ఈయవలసిన తేది.

END OF
TITLE